సాక్షి
గుంటూరు
ఆదివారం । 8 । జనవరి । 2023




పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 43.2300 టీఎంసీలు. ప్రాజెక్టు ఎగువ నుంచి 2000 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా దిగువకు 2200 క్యూసెక్కులు వదులుతున్నారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1400, గరిష్ట ధర రూ.1900, మోడల్ ధర రూ.1600 వరకు పలికింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్(మాచర్ల): నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 578.30 అడుగుల వద్ద ఉంది. ఇది 278.1082 టీఎంసీలకు సమానంగా ఉంది.

న్యూస్‌రీల్

స్టాఫ్‌నర్సుల ఫైనల్ మెరిట్ లిస్టు విడుదల

గుంటూరుమెడికల్: గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు (ఆర్డీ) కార్యాలయం పరిధిలో కాంట్రాక్టు స్టాఫ్‌నర్సు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారి ఫైనల్ మెరిట్ లిస్టును శనివారం విడుదల చేశారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఫైనల్ మెరిట్‌లిస్టును హెచ్‌ఎంఎఫ్ డబ్ల్యూ వెబ్‌సైట్‌లో చూడాలని ఇన్‌చార్జి ఆర్డీ డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్ తెలిపారు.

ప్రశ్నపత్రాలు లీక్ చేసిన వారిపై కఠినచర్యలు

నరసరావుపేటఈస్ట్: పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మెట్–1 పరీక్షా పత్రాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని డీఈఓ ఎం.వెంకటప్పయ్య శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీన ఎస్‌ఏ–1 గణితం ప్రశ్నపత్రాన్ని యూ ట్యూబ్‌లో అప్‌లోడ్ చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరీక్ష నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పెయ్యదూడల ఉత్పత్తిపై అవగాహన

రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సీఈఓ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు



బాపట్లటౌన్: పెయ్యదూడల ఉత్పత్తిపై క్షేత్రస్థాయిలో పశుపోషకులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పశుసంవర్ధక శాఖలోని ప్రతి ఒక్కరిపైనా ఉందని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ సీఈఓ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో శనివారం జిల్లాలోని బాపట్ల, చీరాల సబ్ డివిజన్ల పరిధిలోని కృత్రిమ గర్భధారణ సాంకేతిక నిపుణులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి పెయ్యదూడలే..రేపటి పాడి పశువులనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి దూడలను సంరక్షించే విధంగా చూడాలన్నారు. రైతులకు పశుపోషణ మరింత లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంతో ప్రయోజనకరమైన ఈ పథకాన్ని పాల ఉత్పత్తిదారుల సంఘాలు, మహిళా సంఘాలు, ఎన్‌జీఓ, ఇతర రైతు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కృత్రిమ గర్భధారణ చేసే సాంకేతిక నిపుణులు లింగ నిర్ధారణ వీర్యం ఉపయోగించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి ఎం.హనుమంతరావు, ప్రకాశం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ కాలేషా, చీరాల ఏడీఏ డాక్టర్ చిట్టిబాబు, బాపట్ల ఏడీఏ డాక్టర్ డి.బాలశంకరరావు, జిల్లాలోని పశువైద్యులు, పారా సిబ్బంది, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌కు ఫోన్ చేయండి

- ఈనెల 10 నుంచి అందుబాటులోకి...
- జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

నరసరావుపేట: ప్రజాపంపిణీ విధానం, ధాన్యం కొనుగోలు, గ్యాస్ సరఫరా, పెట్రోలు బంకుల్లోని సమస్యలతోపాటు అన్ని రకాల విషయాలపై వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో 1967 ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటర్ నంబరును ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జి.మోహన్‌బాబు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కాల్‌సెంటర్ల టోల్‌ఫ్రీ నంబర్లు అయిన పౌరసరఫరాలశాఖ- 18004850082/ 1967, ఒకేదేశం-ఒకేరేషన్‌కార్డు-18004253157/ 14445, ఆహార కమిషన్-18004252388 /155235, తూనికలు, కొలతలు-18004254202లను 1967 ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటర్ నంబరుకు అనుసంధానం చేశారన్నారు. 1967 కాల్‌సెంటర్ జనవరి 10వ తేదీ నుంచి అందుబాటులోకి వస్తుందని, ఉదయం 10 నుంచి సాయంత్రం 6గంటలవరకు అందుబాటులోకి ఉంటుందన్నారు. ఈ కాల్‌సెంటర్ ద్వారా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తారన్నారు. తాము చేసిన ఫిర్యాదు ఏ దశలో ఉందో కూడా ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. కావున జిల్లా ప్రజలు 1967 ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటర్‌కు ఫోన్‌చేయవచ్చన్నారు.

పరీక్షా కాలం

- టెన్త్, ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు షెడ్యూల్
- మార్చి 15 నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు
- ఏప్రిల్ 3వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అధికార యంత్రాంగం
- ఇంటర్ పరీక్షలకు ఉమ్మడి జిల్లాలో హాజరు కానున్న లక్ష మంది విద్యార్థులు
- టెన్త్ పరీక్షలకు గుంటూరు జిల్లాలో 27,785 మంది సన్నద్ధం
- పరీక్షల్లో అధిక మార్కుల సాధనకై ప్రత్యేక తరగతుల నిర్వహణ



టెన్త్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న గుంటూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

గుంటూరుఎడ్యుకేషన్: జిల్లాలో పరీక్షల సీజన్ మొదలైంది. ఇంటర్మీడియెట్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల కావడంతో విద్యార్థులను సన్నద్ధం చేయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిమగ్నమవుతున్నారు. అదే విధంగా పరీక్షలకు ఏర్పాట్లు చేయడంలో అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. ఇంటర్మీడియెట్ పరీక్షలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా జరగనుండగా, టెన్త్ పరీక్షలు కొత్త జిల్లాల ప్రాతిపదికన జరగనున్నాయి.

ఇంటర్మీడియెట్ పరీక్షలకు ఉమ్మడి జిల్లాలో లక్ష మంది

మార్చి 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు లక్ష మంది విద్యార్థులు హాజరు కానున్నారు. జిల్లాల విభజన జరిగి, కొత్త జిల్లాలు ఏర్పడినప్పటికీ గుంటూరులోని ఇంటర్మీడియెట్ ప్రాంతీయ కార్యాలయం ద్వారానే మూడు జిల్లాల పరిధిలో కళాశాలల వ్యవహారాలు, పరీక్షల నిర్వహణ జరగనుంది. ఈ విధంగా మార్చిలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 49,785 మంది ప్రథమ సంవత్సర విద్యార్థులు ఇప్పటి వరకు పరీక్ష ఫీజు చెల్లించారు. 48,451 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. పరీక్షల షెడ్యూల్ విడుదల కావడంతో పరీక్షా కేంద్రాల ఏర్పాట్లపై దృష్టి సారించినట్లు ఆర్ఐఓ జి.సునీత చెప్పారు. గతేడాది ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తరువాత బోర్డుకు నివేదిక పంపుతామని ఆమె పేర్కొన్నారు.

ఇంటర్ ఫీజు షెడ్యూల్

జూనియర్ ఇంటర్ ప్రవేశాల్లో జాప్యం నెలకొనడంతో సీనియర్, జూనియర్ ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం వేర్వేరుగా షెడ్యూల్ విడుదల చేసింది. జూనియర్ ఇంటర్ విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఫీజు చెల్లించేందుకు ఈనెల 7న గడువు ముగియనుండగా, రూ.500తో కలిపి చెల్లించేందుకు ఈనెల 12, రూ.వెయ్యితో కలిపి చెల్లించేందుకు ఈనెల 17 వరకు అవకాశం ఉంది. సీనియర్ ఇంటర్ విద్యార్థులు రూ.వెయ్యి అపరాధ రుసుంతో కలిపి పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈనెల 9వ తేదీ వరకు అవకాశ ముంది. 9వ తేదీ తదుపరి రూ.రెండు వేల అపరాధ రుసుంతో ఈనెల 17, రూ. మూడువేలతో చెల్లించేందుకు ఈనెల 23, రూ.ఐదువేలతో కలిపి చెల్లించేందుకు ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉంది.

అపరాధ రుసుంతో 9 తుది గడువు

ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు గుంటూరు జిల్లాలో 27,785 మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. వీరిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 12,276 మంది విద్యార్థులు ఉండగా, ప్రైవేటు పాఠశాలల నుంచి 15,509 మంది ఉన్నారు. టెన్త్ పబ్లిక్ పరీక్ష ఫీజును రూ.500 అపరాధ రుసుంతో కలిపి ఈనెల 9వ తేదీలోపు చెల్లించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం తుది గడువుగా ప్రకటించింది.

విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ

ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో అధిక మార్కుల సాధనకు ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ ఉన్నత పాఠశాలల్లోని టెన్త్ విద్యార్థులకు ఉదయం 8.00 నుంచి 9.00 గంటల వరకు, సాయంత్రం 4.00 నుంచి 5.00 గంటల వరకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల పరిధిలో టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు డీఈఓ పి.శైలజ చెప్పారు.

కోడిపందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

గుంటూరు రేంజ్ ఐజీ త్రివిక్రమవర్మ



నగరంపాలెం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎవరైనా/ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గుంటూరు రేంజ్ ఐజీ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమవర్మ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే దగ్గర్లోని పోలీస్‌స్టేషన్లలో తెలియజేయాలని ప్రజలను కోరారు. కోడి పందేలకు దూరంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గుంటూరు రేంజ్‌లోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల్లోని పోలీస్ అధికారులు/సిబ్బంది కోడిపందేల నిర్వహణపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. వాటిని నిర్వర్తించకుండా చర్యలు చేపట్టాలని, పాత కేసుల్లో ఉన్న ముద్దాయిలను బైండోవర్ చేయాలని ఐజీ ఆదేశించారు.

సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు

పాతగుంటూరు:గుంటూరు జోన్-3 (గుంటూరు, ప్రకాశం, నెల్లూరు) డివిజన్ల పరిధిలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు 12 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ ఆ శాఖ నోడల్ జాయింట్ కమిషనర్ కె.మధుబాబు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యోగోన్నతి పొందిన వారికి గుంటూరు, సత్తెనపల్లి, నెల్లూరు, తాడేపల్లి ప్రాంతాల్లో పోస్టింగ్‌లు కల్పించారు. జాయింట్ కమిషనర్ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడం పట్ల ది కమర్షియల్ టాక్స్ ఎన్‌జీఓ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, డివిజన్ నాయకులు సయ్యద్ జానీబాషా, కోటేశ్వరరావు, నాగరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతం

- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి
- ఎమ్మెల్యేతో కలసి కాలనీ సందర్శన
- సమస్యలు అప్పటికప్పుడు పరిష్కారం



సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: జగనన్న కాలనీల్లో పేదల ఇళ్ల నిర్మాణం వేగవంతం కానుంది. ఇప్పటివరకు అవరోధంగా ఉంటూ వచ్చిన చిన్న చిన్న సమస్యలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అప్పటికప్పుడు పరిష్కరించటం ఇందుకు ఆస్కారమిస్తోంది. తెనాలి నియోజకవర్గ పరిధిలోని బుర్రిపాలెం జగనన్న కాలనీని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌తో కలిసి ప్రభుత్వ శాఖల అధికారులు, నిర్మాణ కాంట్రాక్టర్లతో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. ముందుగా అక్కడి సమస్యల గురించి ఆరాతీశారు. బుర్రిపాలెం లే అవుట్‌లో మొత్తం 9,755 ఇళ్ల పట్టాలు ఇవ్వగా, తొలి దశలో 3,338 ఇళ్లు మంజూరయ్యాయి. వీటిలో 1331 ఇళ్లు బేస్‌మెంట్‌పైగా పూర్తయ్యాయి. వీటిలో నింపాల్సిన బుసక సమస్య కారణంగా పనులు మందగించాయి. దీనిపై జరిగిన చర్చలో, కాలనీల్లోకి నేరుగా ఇసుకలానే, బుసకను కూడా చేర్చగలిగితే ఇళ్ల నిర్మాణం వేగవంతం అవుతుందని ఎమ్మెల్యే శివకుమార్, కాంట్రాక్టర్లు వెలిబుచ్చిన అభిప్రాయంతో జిల్లా కలెక్టర్ ఏకీభవించారు. వెంటనే సంబంధిత ఇసుక రీచ్ కాంట్రాక్టర్‌కు ఫోను చేసి బుసక తరలింపునకు అంగీకారం తీసుకున్నారు. ఒక్కో ఇంటికి 40 టన్నుల చొప్పున 1331 ఇళ్లకు 1500 లారీల బుసకను తరలించనున్నారు. ఇదే రీతిలో పెదరావూరు, ఇతర లే అవుట్లకు సరఫరా కాగలదని కలెక్టర్ హామీనిచ్చారు. లే అవుట్లలో నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై మాట్లాడుతూ సంబంధిత బకాయిలను కొద్దిరోజుల్లో చెల్లిస్తానని కలెక్టర్ స్పష్టంచేశారు. ఇద్దరు మెకానిక్‌లను నియమించి లే అవుట్లలో మరమ్మతులు ఎప్పటికప్పుడు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్యశాఖ డీఈని ఆదేశించారు. లే అవుట్‌లో మెటీరియల్ దొంగతనాలు జరక్కుండా రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని పోలీస్‌శాఖకు సూచించారు.

వారంరోజుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

వారంరోజుల్లో లే అవుట్ నలువైపులా పది సీసీ కెమెరాల ఏర్పాటుకు హౌసింగ్ పీడీని ఆదేశించారు. లే అవుట్‌కు వచ్చే రోడ్డు, అంతర్గత రోడ్లలో అవసరమైన ప్రదేశాల్లో మరమ్మతులు వెంటనే చేయించాలని, తగిన నిధులు మంజూరు చేస్తానని అధికారులకు హామీనిచ్చారు. ఇవన్నీ చేస్తే ఉగాదినాటికి 1331 ఇళ్లు శ్లాబ్ పూర్తవుతాయని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. వేగవంతంగా జరుగుతున్న ఇళ్ల నిర్మాణం జిల్లా కలెక్టర్ చొరవతో శరవేగం కాగలదన్నారు. పెదరావూరు-1, 2, ఇతర లే అవుట్లలోనూ ఇదే రీతిలో పనులు వేగవంతమయేలా చూడాలని, అధికారులు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాయినాథ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, తహసీల్దార్ కె.రవిబాబు, హౌసింగ్ ఈఈ భాస్కర్, డీఈఈ రఫీ, విద్యుత్ డీఈ అశోక్‌కుమార్, మున్సిపల్ ఇంజినీరు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన సాంకేతికతతో భూముల రీ సర్వే



రెంటపాళ్లలో భూ హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు

- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- రెంటపాళ్లలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు
- భూ రక్ష పథకం పత్రాల పంపిణీ

సత్తెనపల్లి: రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ పరికరాలను వినియోగించి భూముల రీ సర్వే చేపట్టిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో శనివారం జరిగిన సభలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్ష పథకం లబ్ధిదారులకు భూహక్కు పత్రాలను ఆయన అందజేశారు. మంత్రి అంబటి మాట్లాడుతూ గతంలో రైతులు తమ భూములు సర్వే చేయించుకోవాలంటే చాలా కాలం పట్టేదని, నేడు జగనన్న ప్రభుత్వం భూ సర్వేను గ్రామ స్థాయిలో అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. వివాదాలకు తావులేని భూ సర్వే సాగుతుందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి వేళ్లూనుకుపోయిన భూ సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూ రక్షా పథకంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. 100 ఏళ్ల తర్వాత భూములను రీ సర్వే చేసి పక్కాగా భూహక్కు పత్రాలు రైతులకు ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయమన్నారు. ప్రస్తుతం చేపట్టిన రీ సర్వే వందేళ్లు గుర్తుండిపోయేలా హద్దులు ఏర్పాటు చేసి రికార్డులు పక్కగా తయారు చేయడం జరిగిందన్నారు. సభలో ఆర్డీఓ బీఎల్ఎన్ రాజకుమారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్లం విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ కె నగేష్, ఎంపీడీవో జీవీ.సత్యనారాయణ మాట్లాడారు. మంత్రి అంబటి కొన్ని పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్ బీ, నాయకులు కొర్లకుంట వెంకటేశ్వర్లు ఏకుల మత్తయ్య, ఎంపీటీసీ నక్కా పద్మా, కొమెర శివశంకర్, పల్లె గాబ్రియేలు, నందిగం యల్లమంద తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయికి వ్యవసాయ పరిశోధనలు

వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ విష్ణువర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి

బాపట్ల: వ్యవసాయశాస్త్రవేత్తలు తమ పరిశోధనలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం ద్వారా అన్నదాతల సంక్షేమానికి కృషిచేయాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న 52వ వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం శనివారంతో ముగిసింది. డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఔత్సాహిక రైతులందరూ వ్యవసాయాన్ని వాణిజ్యపరం చేసి ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నారు. బెంగళూరుకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ కె.శ్రీదేవి, లాం ఉద్యాన పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.శిరీష, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ టి.సుశీల, మహిళా రైతు టి.శ్రీనిధి, యువ ఔత్సాహిక రైతు సందీప్ కన్నన్, ఔత్సాహిక మహిళా వాణిజ్యవేత్త ఎ.శ్రీదేవి, వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థి వి.వెంకటేశ్వర్లు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ త్రివిక్రమరెడ్డి ఎక్కువ కాలం మన్నే శనగ విత్తనాల రూపకల్పనపై దృష్టి పెట్టాలని విశ్వవిద్యాలయాన్ని కోరారు. శాశ్వత కార్యనిర్వాహక సభ్యులు, ఏపీ అగ్రిమిషన్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి డ్రోన్ టెక్నాలజీని స్థిరీకరించి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విశ్వవిద్యాలయ పరిధిలోని బనగానపల్లి, తిరుపతి, విశాఖపట్నంకు చెందిన స్వచ్ఛంద సంస్థల కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు వారి కేంద్రాలలో వ్యవసాయ కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎల్.ప్రశాంతి, విస్తరణ సంచాలకులు డాక్టర్ పి.రాంబాబు, రిజిస్ట్రార్ డాక్టర్ గుత్తా రామారావు, లాం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ జి.సుబ్బారావు, కె.వి.కె.ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, డాట్ సెంటర్ కోఆర్డినేటర్లు, సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు. వ్యవసాయ విస్తరణ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.ముకుంద రావు వందన సమర్పణ చేశారు.

గ్రూప్-1 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టభద్రత



జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

నగరంపాలెం(గుంటూరు వెస్ట్): జిల్లా వ్యాప్తంగా 25 పరీక్షా కేంద్రాలలో ఆదివారం జరగనున్న గ్రూప్-1 పరీక్షలకు పటిష్టమైన పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్‌హఫీజ్ తెలిపారు. ఈనెల 8న జరగనున్న గ్రూప్-1 పరీక్షల దృష్ట్యా శనివారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పందన హాల్‌లో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలవుతుందని అన్నారు. ఇద్దరు చొప్పున మహిళా, పురుష పోలీస్ అధికారులు, మొబైల్ బృందాలు, ఒక ఎస్ఐ విధుల్లో ఉంటారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలక్ట్రానిక్, జిరాక్స్, ముద్రణ, సెల్‌ఫోన్ దుకాణాలను ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మూసివేయాలని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత వేళల్లో పరీక్షా కేంద్రాలకు హాజరవ్వాలని అన్నారు. పరీక్షలకు అంతరాయం లేకుండా పటిష్టమైన భద్రత చర్యలను ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు తమ వెంట సెల్‌ఫోన్లు, విలువైన వస్తువులు తీసుకురావద్దని చెప్పారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ట్రాఫిక్ పోలీసులతో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా 'విజయస్ఫూర్తి'

బాపట్ల డీఈఓ రామారావు



మాట్లాడుతున్న బాపట్ల డీఈఓ రామారావు

పర్చూరు: పదిలో ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా 'విజయస్ఫూర్తి' కార్యక్రమం రూపకల్పన చేశామని బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు అన్నారు. శనివారం పర్చూరులోని స్థానిక వైఆర్ హైస్కూల్‌లో పర్చూరు డివిజన్‌లోని ఎంఈఓలు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ విషయ నిపుణులతో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన విషయాల్లో పరీక్షకు విద్యార్థులను సన్నద్ధులను చేయడం కోసం తగిన ప్రణాళిక రూపకల్పన చేశామన్నారు. ఈనెల 19వ తేదీ నుంచి బాపట్ల జిల్లాలో అమలు చేస్తామన్నారు. విద్యార్థులను పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులను చేయటానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు రోజువారీ పరీక్షలు నిర్వహించి వాటిని మూల్యాంకనం చేసి మరలా విద్యార్థులకు సూచనలు చేసి మరింత రాటుదేలేలా సన్నద్ధం చేయాలని హెచ్‌ఎంలకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పర్యవేక్షణ ఉంటుందని, అందుకు ఉపాధ్యాయులను, విద్యార్థులను సిద్ధం చేయాలని హెచ్‌ఎంలను ఆదేశించారు. ఎస్ఎంఎంఎస్, స్కూల్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్, జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలపై సమీక్ష చేశారు. పర్చూరు ఉపవిద్యాశాఖాధికారి ఎ.కిరణ్‌కుమార్, నాడు-నేడు జిల్లా ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, బాపట్ల డీఎస్ఓ సాధిక్, పర్చూరు డివిజన్‌లోని హెచ్‌ఎంలు, విషయ నిపుణులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి
- 20 మంది నుంచి ఫిర్యాదుల స్వీకరణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

పాత గుంటూరు (గుంటూరు తూర్పు): వివిధ శాఖల ఉద్యోగుల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత కార్యాలయాలకు పంపడం జరుగుతుందని, వాటిని పరిశీలించి నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం (స్పందన) నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, డీఆర్వో కె.చంద్రశేఖరరావు పాల్గొని ఉద్యోగుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి 20 మంది ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఫిర్యాదులు అందాయి. కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించి ప్రతి కార్యాలయంలో రిజిస్టర్‌ను నిర్వహించాలని, పరిష్కరించిన ఫిర్యాదులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు. అందిన ఫిర్యాదులు ఉన్నతాధికారుల పరిష్కార పరిధిలో ఉన్నట్లు అయితే ఆ మేరకు జిల్లా అధికారులు వారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి యాక్షన్ రిపోర్ట్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డీఈఓ శైలజ, డీఎస్ఓ పద్మశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిణి మనోరంజని, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, డీపీఓ కేశవరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పేద గుండెకు ముందస్తు సంక్రాంతి

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున
- భట్టిప్రోలులో 330 మందికి నూతన పింఛన్ల పంపిణీ

భట్టిప్రోలు: నవరత్నాల్లో ఇచ్చిన హామీల ప్రకారం దఫాల వారీగా పింఛన్లు పెంచుతూ అవ్వా తాతలకు అండగా ఉన్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు మార్కెట్ యార్డులో శనివారం సాయంత్రం మండలంలోని 12 సచివాలయాల పరిధిలో నూతనంగా మంజూరైన 330 మందికి నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా జరిగింది. ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ నిరుపేదల్లో ఆత్మస్థైర్యం నింపుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సహాయాన్ని పెంచి అందించడంతో పాటు పేదల గుండెల్లో ముందుగానే సంక్రాంతి వచ్చినట్లుందన్నారు. ఎన్నికల సమయానికి ఇచ్చిన మాట ప్రకారం రూ.3 వేలు అందిస్తామన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు సంక్షేమాన్ని అందిస్తూ ప్రజా పరిపాలన చేస్తున్నామన్నారు.

ప్రతి ఇంటికి నేరుగా సంక్షేమ సాయం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మనమంతా జగన్‌కు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా నవరత్నాలు పేదలందరికీ గృహాలు కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు చేపడుతున్న డ్వాక్రా మహిళలు 23 మందికి మంత్రి చేతుల మీదుగా రూ 8.05 లక్షలు ప్రారంభ పెట్టుబడి కింద అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాస రావు (నాని), గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఉప సర్పంచ్ బూర్లె రామ ప్రసాద్, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యులు కొతరపు పద్మావతి, గద్దె సుశీల, డొక్కు నాగకుమారి, మండల సమాఖ్య ఏపీఎం కొండూరు శోభన్, వైఎస్సార్ సీపీ నాయకులు తలకొల యలమంద, దారా చెన్నయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న వసతి దీవెనకు సోషల్ ఆడిట్

నెహ్రూనగర్ (గుంటూరు తూర్పు): జగనన్న వసతి దీవెన పథకం కింద 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించిన తల్లిదండ్రుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ అయ్యే అంశంపై గ్రామ/వార్డు సచివాలయాల్లో సోషల్ ఆడిట్ జరుగుతుందని ఎస్సీ వెల్ఫేర్ డీడీ మధుసూధనరావు శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ పథకం కింద విద్యార్థుల వివరాలు, కళాశాలల్లో, గ్రామ/వార్డు సచివాలయాల్లో వెరిఫికేషన్, సోషల్ ఆడిట్ జరుగుతుందని, అనర్హులైన విద్యార్థులు సంబంధిత సచివాలయంలో తగు ధ్రువీకరణ పత్రాలతో అభ్యంతరాలను నమోదు చేసుకోవాలన్నారు. కళాశాలల్లో రెన్యూవల్స్, ఫ్రెష్ విద్యార్థులు రిజిస్ట్రేషన్‌ను ఈ నెల 10వ తేదీలోగా చేసుకోవాలని, బయోమెట్రిక్ జనవరి 12లోపు చేసుకోవాలన్నారు. సచివాలయంలో జనవరి 12న తల్లి బ్యాంక్ అకౌంట్‌కు ఎన్‌పీసీఐ లింక్ లేని తల్లుల వివరాలు నోటీసు బోర్డులో పెట్టడం జరుగుతుందన్నారు. సచివాలయాల్లోనే 13వ తేదీలోపు 5 స్టెప్ వెరిఫికేషన్ సచివాలయంలో చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అన్ని సచివాలయాల్లో 18, 19వ తేదీల్లో అనర్హుల జాబితాలను ప్రచురించడం జరుగుతుందన్నారు. 28న అభ్యంతరాల స్వీకరించి కమిషనర్/ఎంపీడీఓలకు నవశకం లాగిన్ ద్వారా ఫార్వార్డ్ చేయబడుతుందన్నారు. అదే రోజు అభ్యంతరాలను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

బీసీసేన జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా విజయ



నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేస్తున్న సంఘ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు

నెహ్రూనగర్ (గుంటూరు తూర్పు): బీసీసేన జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా వేంపటి విజయ నియమితులయ్యారు. శనివారం అరండల్‌పేటలోని విశ్వబ్రాహ్మణ సంఘం హాల్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం సంఘ రాష్ట్ర అధ్యక్షులు కౌంతి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది. సంఘ ఉపాధ్యక్షుడిగా అనంత మల్లిఖార్జున, గుంటూరు ఉమ్మడి జిల్లా మహిళా కన్వీనర్‌గా బత్తుల లక్ష్మీ పద్మలత, అచ్చంపేట మండల అధ్యక్షుడిగా షేక్ జానీ బాషా నూతనంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో బీసీ సేన బలోపేతం చేస్తానన్నారు. బీసీల కులాల వారీగా జనగణన చేపట్టాలని, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు సురగాని లక్ష్మీ, కృష్ణవేణి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ఖైదీలు అర్జీలు పెట్టుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నకుమార్



ఆహారాన్ని రుచి చూస్తున్న కె.రత్నకుమార్

గుంటూరు లీగల్: అర్హులైన ఖైదీలు అర్జీలు పెట్టుకుంటే ఉచిత న్యాయ సహాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నకుమార్ సూచించారు. నూతనంగా ప్రారంభించిన లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సిస్టంకు ఎంపికైన చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుసులూరి జయరత్నం, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఇళ్ల మధుబాబుతో కలిసి ఆయన శనివారం జిల్లా కారాగారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలకు ఉచిత న్యాయ సహాయంపై పలు సూచనలు చేశారు. అనంతరం వంటశాలను పరిశీలించారు. ఖైదీలకు అందించే ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా ఖైదీలకు అందుతున్న సదుపాయాలను పరిశీలించారు. జైలు సూపరింటెండెంట్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

DRIVING SCHOOL

■ గాంధీ డ్రైవింగ్ స్కూల్ నందు అనుభవజ్ఞులైన స్త్రీ/పు॥ లకు కారు డ్రైవింగ్, స్త్రీలకు టూవీలర్ నేర్పించబడును. 5/1 బ్రాడీపేట, గుంటూరు 9297309612, 9347807270

EDUCATION

■ Spot Admissions in to M.Com, MA English & MA Social Work, with No Late Fee 06/01, with Late Fee 10/01, PLNM Degree College ✆ 9177408565, Last Chance

■ 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట, Gnt 8008145899

SPOKEN ENGLISH

■ కేవలం 30రోజుల్లో తేలికైన పద్ధతుల ద్వారా గ్రామర్‌తో సహా పూర్తిగా స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును. హోమ్ ట్యూషన్స్ చెప్పబడును, నలంద కోచింగ్ సెంటర్, 4/17, బ్రాడీపేట, గుంటూరు. సెల్ : 9440181403, 7780618307

TUTION

■ 10th, Inter పాస్ గ్యారంటీ లేదా ఫీజు వాపస్, CBSE / ICSE / STATE / ISC. Sree Jaya Tution Point. 7780444132, 7799202629

REAL ESTATE

■ గుంటూరు, గోరంట్ల, లాం పరిసర ప్రాంతాలలోని ఇళ్ళు, స్థలములు, అపార్ట్‌మెంట్లు, జనచైతన్య GPR, ఉడా అప్రూవల్ ప్లాట్లు మీ ప్లాట్లు తెలియకపోయిన అ/కొ సంప్ర॥ 9441065439

■ శ్రీ శక్తి HSJS రిజిస్టర్ సంస్థ ద్వారా లొనకొండ రైల్వే స్టేషన్ 3km ఇళ్ళు 1/4 కి.మీ దూరంలో మహిళల అభివృద్ధికై 72 గజాలు 44వేలు, చ॥గ॥లు 25వేలు. 8367061657, 9052631509

■ గుంటూరు చుట్టుప్రక్కల గోరంట్ల, లాం, అంజలి, జనచైతన్య, కల్పతరు, మధురానగర్, చలపతి, GPR, ఇన్నర్‌రింగ్‌రోడ్డు, వైష్ణవి అన్ని ప్రైవేటు వెంచర్స్‌లో ప్లాట్స్ అమ్మ/కొన. 8885537575

■ గుంటూరుసిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శ్రీనగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9848778855

■ గుంటూరు సిటీ, గోరంట్లలోని అంజలి, కల్పతరువు లాం, చలపతి, సొసైటీ, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, కొత్తబైపాస్, ప్రైవేట్ వెంచర్స్ & జనచైతన్య ప్లాట్స్ అ/కొ 9492770739

■ హైదరాబాద్ & గుంటూరు గోరంట్ల, రెడ్డిపాలెం, రాజా, మంగళగిరి, పెద్దకాకాని మొదలగు గ్రామాలలో ఇళ్ళు, స్థలములు పొలములు ప్లాట్లు & జనచైతన్య ప్లాట్లు అ/కొ సంప్ర: 6281494079

■ 8-01-23 ఓపెనింగ్ ఆఫర్. సం॥ 20 వేలు కౌలు 10సం॥ & 100అ తారు రోడ్డు ఫేస్ 1064 గ॥ ప్రీ. ఎకరం, 1/2 ఎకరం ఎర్రచందనం చెట్లపై కోట్ల ఆదాయం. 8801803689

WANTED

■ పొలాలు, ప్లాట్లు, ఫ్లాట్స్, బిల్డింగ్స్, విల్లాస్ కొనబడును. సగం క్యాష్ మిగతా సగం మా స్థలం ఇవ్వబడును. & ఏజెంట్స్ సంప్రదించగలరు 9494238798, 9502020265

FLAT FOR SALE

■ 3 B/R Flat East face 2270 Sft, Full Finshed ready to occupy, Ratnagiri colony, 1st line, Near Reliance mart, Guntur 9100029529

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft), E/W ఫేసింగ్, ఫుల్‌ఫినిష్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 8885043899

■ గుంటూరు శ్యామలానగర్ 4వలైను సాయినరస్ అపార్ట్‌మెంట్ నందు 1వఫ్లోర్ తూర్పుఫేసింగ్ 1000Sft రీమోడల్, ఫ్లాట్ నెం.4 కారు పార్కింగ్‌తో అమ్మబడును 9885791146

■ గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్‌లో 80అ॥ రోడ్డు ఫేసింగ్ 3BHK 1600SFT నార్త్ ఫేసింగ్ ఫ్లాట్ అమ్మకానికి కలదు. ఫుల్ ఫినిష్, అద్దె రూ.13,000/- 8977778012, 8978855678

■ 2BHK 1000.Sft Flat for Sale 1st Subbamma Residency, Bosu Bomma Centre, Venigandla (V), Price: 21.50 L. 9502006419, 9346928358

■ గుంటూరు శ్యామలానగర్ 2/1 నందు నూతనంగా నిర్మించిన 3BHK (2007Sft) ఈస్ట్&వెస్ట్ ఫేసింగ్ గల ఫ్లాట్లు అమ్మకమునకు కలవు 9110318196, 7893957391

HOUSE FOR SALE

■ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో యాక్స్‌గ్లోబల్ స్కూల్‌కి దగ్గరలో 144చ॥గ॥ ఇండిపెండెంట్ హౌస్ అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలదు. 9966666084, 7396704509

■ గుంటూరు లాలాపేట పెద్ద మసీదు వద్ద 110 చగ॥ పడమర ఫేసింగ్ ఇల్లు, 60చగ॥ ఉత్తరం ఫేసింగ్ ఖాళీస్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9182513352

■ గుంటూరు నల్లపాడురోడ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లో పడమర ఫేసింగ్ 37×77 కొలతలు గల 316 చ॥గ॥లలోని ఇల్లు (H.No.HIG.111) అమ్మబడును. 9440247076

LAND FOR SALE

■ పాతగుంటూరు యాదవబజారు 2/5 తూర్పు ఫేస్ 30 అ॥ రోడ్, 304 చ॥గ॥ గ్రూప్ హౌస్ కట్టుకొనుటకు 3 ఫ్లోర్‌లు 6 ఫ్లాట్స్ సంప్ర॥ 9849477600

■ రేజంగివరం జాగర్లమూడివారిపాలెం గ్రామాల మధ్యలో నేషనల్ హైవే ప్రక్కన 1/2 లేదా 1 ఎకరా స్థలం (కమర్షియల్ ల్యాండ్) అమ్మబడును ఆసక్తికలవారు కాంటాక్ట్ పాత పాగాకు కంపెనీ శ్రీరామ్ వే బ్రిడ్జి ఎదురు, రేజంగివరం ✆ 77021 38324, 96188 99078

PLOT FOR SALE

■ స్థలం అమ్మబడును. తెనాలిలోని చిన్న పరిమి గ్రామంలో పెద్దగాదెలవర్రు రోడ్‌లో లాండ్ కన్వర్షన్ అయ్యి 3297 చగలో కాంపౌండ్ వాల్ కట్టివున్న స్థలం అమ్మబడును. 9247221254

■ 54చగ॥ ఓపెన్ ప్లాట్, ఇళ్ళ మధ్యన (కొ. 14.50 X 33.50) పడమర ఫేస్ RTC కాలనీ అయ్యప్పనగర్‌నందు కేవలం13లక్షలకే అన్ని సౌకర్యాలతో అమ్మబడును 9642439484

■ నరసరావుపేట కలెక్టర్ ఆఫీసుకు దగ్గరలో మెయిన్‌రోడ్‌ను ఆనుకొని ఉన్న ఎక్సైజ్ DTCP అప్రూవ్డ్ లేఅవుట్ (LP No.29/2022/G) KK గ్రీన్‌సిటీ నందు ఓపెన్‌ప్లాట్స్ అతితక్కువ ధరలో అమ్మకానికి కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం కలదు. కాల్: 7036661157

■ గుంటూరు బస్టాండ్‌కి 7 కి.మీ. దెవలప్ వెంచర్స్ నందు 120 చ.గ.ప్లాటు రూ.7 లక్షలు (ఉప్పలపాడు) మరియు 162 చ.గ. రూ.15 లక్షలు (బుడంపాడు) స్పాట్ రి. 88175 28192

■ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని చిర్రేశ్వర గ్రామం నందు KL యూనివర్శిటీ దగ్గరలో తూర్పు ఫేసింగ్ గల 273 చ॥గ॥ గ్రామ మధ్యలో స్థలం అమ్మబడును. సంప్ర॥ 9490572990.

పొలాలు అమ్మబడును

■ గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం నందు 12.5 ఎకరముల పొలం అమ్మబడును. సంప్ర॥ 94925 28323, 9949525564

OLD BUILDING

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

■ పాతబిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకుల షెడ్లు, పగల కొట్టి నేలమట్టం చేయబడును. పాత దర్వాజాలు, కిటికీలు, కలప ఐరన్ కొనబడును, సెల్లార్‌తీయబడును 8639394993

SITE FOR SALE

■ రెపల్లె నుండి పెనుమూడి రోడ్‌లో 45 అడుగుల లోతు 96 అడుగుల వెడల్పు, తూర్పు ఫేసింగ్ 10 సెంట్లు సైట్, వైసరాయ్ హోటల్ పక్కన మందుగుండు గొడౌన్ ఎదురుగా సైట్ అమ్మబడును. ఫోన్: 93981 07955

VILLAS FOR SALE

■ గుంటూరు సిటీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఇన్నర్ స్క్వేర్ రెస్టారెంట్‌కి దగ్గర 150 చ॥గ॥లలో లగ్జరీ డూప్లెక్స్ విల్లాస్ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9393789444

TOLET

■ శారదా కాలనీ, 28వలైను (G+2) బిల్డింగ్ నందు Double Bed Room, 1st ఫ్లోర్ కబోర్డ్స్ మరియు కార్ పార్కింగ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు 9704442783

■ గుంటూరు AT అగ్రహారం 4వలైను, లక్ష్మీప్రియం అపార్ట్‌మెంట్2BHK, 1000 SFTఉత్తరం ఫేసింగ్ గల ఫ్లాట్‌నెం.303 అద్దెకు ఇవ్వబడును 6304950338

■ 2 Bed Room House with car parking newly renovated, coloured, rent : 14000 per month, Cont: Sai Baba Road, Near Narne towers, Guntur 9885517249

■ 11,000/- Rent 3BHK Flats (1700Sft) Cup Boards car Parking all amenites Tenali Road Flyover, Mangalagiri Employees only. Cont: 9618258119

■ తెనాలి చెంచుపేటలో 4000Sft స్పేస్ ఉన్న బిల్డింగ్ బ్యాంకులకు, వ్యాపార సంస్థలకు, ప్లేస్కూల్స్‌కు, షోరూమ్స్‌కు, ఆఫీసులకు, అద్దెకు ఇవ్వబడును. వెంటనే సంప్ర॥ 8885488888

TO-LET COMMERCIAL

■ వారధి దాటిన తర్వాత, తాడేపల్లిలో NHకు 200మీ దూరంలో ఇండిపెండెంట్ హౌస్‌లో 1st Floor, 2000 Sft కమర్షియల్ స్పేస్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98857 95749

RENT

■ గుంటూరు ఆటోనగర్ బైపాస్‌రోడ్ ఎదురుగా 8300 చ॥అ॥ల గోడౌన్ 150 HP పవర్‌తో అద్దెకు ఇవ్వబడును. ఫోన్: 9848126934

LEASE

■ విజయవాడ-గుంటూరు జాతీయ రహదారిలో మంగళగిరి DGP ఆఫీసు ఎదురు సర్వీస్ రోడ్‌లో హ్యాపీ రిసార్ట్స్ దగ్గర, సర్వీస్ రోడ్‌ను ఆనుకొని 20,000 చ.అ. కమర్షియల్ ప్రిమిసెస్ లీజుకు ఇవ్వబడును. 9848918203

SHOP FOR SALE

■ షాపు అమ్మకమునకు (17x28) తూర్పు ఫేసింగ్ GTరోడ్ రిషివ్యాలీ హోమ్స్ మరియు (10x11) షాప్స్ అద్దెకు/అమ్మకానికి కలవు. సంప్ర: 9912345688

SERVICES

■ Part time accounts చేయబడును Income tax & GST returns వేయబడును, అన్నిరకముల Accounting services కు సంప్ర॥ 9642439484

■ We Create High Quality Websites for your business requirments, Classified, E-Commerce, News, Etc. at 999/- only 6302252056

ASTROLOGY

■ విద్యా, వ్యాపారం, వివాహం, సంతానం, పిల్లల పేర్లు, ఫోన్‌లోనే చెప్పబడును. Ph: 9502274956

BUSINESS OFFER

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038

■ Royal Paradise, Naidu Gari Biryani offering franchises in Guntur at lowest prices. Interested can Contact: 7799648888.

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్ 4-1/2;6-1/2;7"& 8" అంగుళం బోర్లు & ఫ్లషింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహరమహల్ ఎదురుగా; L.V.R క్లబ్‌ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183887

FOR SALE

■ పెట్రోల్ బంక్ అమ్మకానికి కలదు. గుంటూరు - హైదరాబాద్ రోడ్‌లో హైవే పైన మిర్యాలగూడ వద్ద అన్ని సౌకర్యములతో అభివృద్ధి చేయబడి. రన్నింగ్ కండీషన్ ఉన్నది. ఫోన్: 9912798000, 9010975008

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% బిజినెస్ ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో కొనబడును. ముతూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో ఈ రోజు రేట్ ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 88024 89999

OLD AGE HOME

■ గుంటూరు నందు వృద్ధులకు, వితంతువులకు, ఏబాదరాబందీలేని మహిళలకు వసతి కలదు. వర్కింగ్ ఉమెన్‌కు తక్కువ ఫీజుతో అన్ని వసతులతో హాస్టల్ కలదు 8977365999

■ నిఖిత ఓల్డేజ్‌హోమ్ సర్వీసెస్ వృద్ధులను చూసుకొనుటకు మరియు వంటవని చేయుటకు మీ ఇంటివద్దకే పంపించబడును & బెడ్‌రిడెన్ పేషెంట్లు, పక్షవాతం పేషెంట్లను వృద్ధులను చేర్చుకోబడును. 9030983535

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ: 5 సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

NURSERY

■ మా వద్ద రూ.50 నుండి 15 K వరకు విలువ గల నాణ్యమైన అన్ని రకముల మొక్కలు & గిఫ్ట్ ఐటమ్స్ లభించును. శ్రీమణికంఠ నర్సరీ & ఆర్గానిక్స్, శ్రీ అయ్యప్పనగర్, శిల్పారామం వద్ద, మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగ్‌రోడ్ ఫేజ్-2, సం: 9494964459. గుంటూరు

TOURS & TRAVELS

■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357

WANTED

■ We are hiring.. Arthematic & Reasoning, Data Entry Operator, Technical work staff, DTP Operator, Krishna Veni Degree College, CPT Road, Narsaraopeta. 9866929567, 9609783384

■ Wanted Male Telecallers cum Class incharges Qualification Any Degree / B.Tech. Salary: 12,000/- Master Minds College, Guntur. Contact: 9100024059

■ లేడీ అటెండెంట్ కావలెను. 5సం॥ బాబును చూసుకొనుటకు 35సం॥లోపు Female కావలెను. డే డ్యూటీ మాత్రమే. 9849110499

■ లేడీ టెలికాలర్స్ వెంటనే కావలెను. అర్హత, అనుభవమును బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇన్‌స్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు, 7386551911

■ Shalome E.M School, Shalome Nagar, Gnt. Wanted Computer Teacher with MCA Degree at least 3Yrs Exp. Fluency in English is a must. Ph: 9440260961

■ తేజ మీడియా నందు పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి మండలాల వారిగా విలేకర్లు (రిపోర్టర్స్) కావలెను. 7382472349 email: tejamedia.hr@gmail.com

■ నాగసాయి పెయింట్ షోరూమ్ నందు పని చేయుటకు హెల్పర్స్ అర్జెంట్‌గా కావలెను. మంచి జీతం + రూమ్ వసతి కలదు. సంప్ర॥ XXXసోప్ కంపెనీ ఎదురు, గోరంట్ల, గుంటూరు 9440715763

■ జనతా మెడికల్ కార్పొరేషన్ నందు పనిచేయుటకు Male / Female Staff కావలెను. జీతం:15000–20000,సంప్ర 9059308258, 8440262127

■ గుంటూరు లాలాపేటలోని ప్రముఖ క్లాత్ గొడౌన్ నందు వర్క్ చేయుటకు లేడీ అకౌంటెంట్ కావలెను. ట్యాలీ + కంప్యూటర్ అనుభవం తప్పనిసరి 9885179687

■ గుంటూరు పట్టణంలోని ప్రముఖ స్వీట్ షాపు నందు పనిచేయుటకు అనుభవం గల యువతీ/యువకులు కావలెను 9866132826, 9441121025

■ గుంటూరు పట్టణంలోని కొత్తపేట నందు ఇంట్లో పని చేయుటకు వంటమనిషి స్త్రీ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత 9866132826, 9989533239

■ Wanted Exp. Lady Tailors & Shop Keepers. Pls contact 9440472229

■ తాడికొండ, నంబూరు, కొప్పురావూరు, పెదకాకాని, ఆటోనగర్, గుంటూరు సిటీలో 12గం॥ డ్యూటీ చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, సూపర్‌వైజర్స్‌కావలెను. అ:10th, ఇంటర్, ఎత్తు5.6, వ:25-45సం॥ జీతం:12000-14000, హౌస్ కీపింగ్‌కు లేడీస్ కావలెను 8గం॥-8000 7989846468

■ శ్రీ వెంకటేశ్వర కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు ఫ్రెషర్ ఫీమేల్ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 25, అర్హత:ఇంటర్, డిగ్రీ, జీతం: 10-12వేలు, బ్రాడీపేట, 4/13, గుంటూరు. 9494024234

■ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నందు పనిచేయుటకు ఒక మార్కెటింగ్ మేనేజర్ కావలెను. Qul: డిగ్రీ & MBA. శాలరీ : 15k to 20k. లక్ష్మీపురం, గుంటూరు. 9866649903

■ గుంటూరు సిటీలో హౌస్ వైరింగ్ చేయుటకు & హోమ్ అప్లయన్సెస్ రిపేరు చేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. 9704959898, 7032221774

■ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ హౌస్ కీపర్స్/వాష్‌రూమ్ క్లీనర్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం, సంప్ర॥ సాయిబాబారోడ్, గుంటూరు 9492730433

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ అగ్రి పొల్యూషన్స్ కంపెనీలో పనిచేయుటకు స్టాక్ ఇన్‌ఛార్జ్ కావలెను. అకౌంట్స్‌పై అవగాహన కలవారికి ప్రాధాన్యత. జీ: 10,000/- 12000/- 7799544555, 8897968866

■ నిరుద్యోగ యువతి యువకులకు Hydలో అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశములు కలవు. అ: 10th, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మంచి జీతం+ PF,ESI సంప్ర॥ 9493881531, 9032881531

■ గుంటూరు, కొరిటెపాడు ప్రముఖ ఎడ్యుకేషన్ సర్వీస్ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 10,000+ఇన్సెంటివ్స్. Qul: ఏదైనడిగ్రీ 7569995555, 8374824339

■ గుంటూరు, సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ, బాపట్ల, చీరాల, తెనాలి ఏరియాలలో ప్రముఖ సంస్థలో ప్రమోటర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్టులు, M/F కావలెను.మంచిజీతం 7386888833, 9290899999

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194

■ గుంటూరులోని ప్రముఖ టూ వీలర్ ఫైనాన్షియల్ కంపెనీ నందు వర్క్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qul: డిగ్రీ, Age: 25సం॥లోపు. 8978855399

■ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 9618888036, 9966384666

■ ప్రముఖ సంస్థలో GNT & Chపేటలో పనిచేయుటకు M/F కావలెను. Q.7th- డిగ్రీ (P/F) వ:18-30సం॥, జీతం: 12000-30000. ఫోన్ 8074888578, 8398093511, 9030863434

■ నెహ్రూనగర్ నందు గల మా సంస్థ శ్రీబాలాజీ హోంనీడ్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. Qual: 7th+, Sal:8000 +ఇన్సెంటివ్స్. 8179243779

■ గుంటూరులో హాస్పిటల్ నందు ANM, GNM, MPHW, నర్సింగ్‌స్టాఫ్ (M/F) కావలెను. లేడీ రిసెప్షనిస్ట్ &, 10th పాస్ అయిన వార్డ్ బాయ్స్ కావలెను. ఫోన్: 9963287870

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌ఫార్మర్స్ కంపెనీలో 4 సం॥ Tally లో Accounts అనుభవం గల అకౌంటెంట్ కావలెను. జీతం అనుభవం బట్టి ఇవ్వబడును. 8977244736, 9490157852

■ నరసరావుపేటలోని Raymond Shop నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ మరియు టైలర్స్ కావలెను. సంప్రదించండి. ఫోన్: 93939 31193

■ గుంటూరు ఆటోనగర్‌లోని లలిత ఆటో మొబైల్స్ నందు పనిచేయుటకు హెల్పర్స్ M/F డ్రైవర్స్(M) షాప్ కీపింగ్ (F) కావలెను. సంప్ర: 7337384894, 7674059621

■ గుంటూరు+ విజయవాడలోని ఇళ్ళలో &హాస్పిటల్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. మరియు ANM, GNM నర్సులు కావలెను. జీ:13000-18000. భోజనం,రూమ్‌ఫ్రీ 8977720023, 9392442511

■ తేజ మీడియా నందు పనిచేయుటకు Good Lookingలేడీమేనేజర్,యాంకర్స్‌కావలెను.కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ నాలెడ్జి తప్పనిసరి 7382472349, e-mail:tejamedia.hr@gmail.com

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు సత్తెనపల్లి, మంగళగిరి, గుంటూరు, దాసరిపాలెంలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 9866618811, 9866618877

■ అభరణ జ్యూయలర్స్ గుంటూరు నందు రికార్డ్ అసిస్టెంట్స్ ఎక్సెల్ షీట్ ఆపరేటర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, టాలి ఆన్‌లైన్ డేటా వర్క్ కావలెను. వయస్సు25-30సం॥ 6309184777, 9491896162

■ వడ్డేశ్వరం, తాడేపల్లిలోని ప్రముఖ యూనివర్శిటీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూంఫ్రీ. జీ:11500 PF+ESI 6304289551, 8554081057, 9100097782, 9100098880

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:6301728311

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509588

■ ఇంపోర్టెడ్ డ్రై ఫ్రూట్స్ & నట్స్ హోల్‌సేల్ & రిటైల్‌గా మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. మంచి జీతం+కమీషన్. 9392291908

■ Wanted Qualified & Experienced Teachers for Pre, Primary to High School Classes all Subjects Send your Resume by whatsup. 9391129999 / 8885399953. Interview & Demo. 9-01-23 from 9.30am to 5.00pm. Amaravathi School, Tadepalli

■ Wanted field executives in Guntur location for Banking sector (Fullerton & HDFC) Good Salary + Ince. + Petrol allowance. Ph : 90320 91126

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899

■ ప్రకాశం, పులపాడు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (జీతం : 12000/-) మరియు సూపర్‌వైజర్స్ (జీతం : 15,000/-) కావలెను. ఉచిత వసతి మరియు భోజనసౌకర్యం, PF, ESI సౌకర్యం కలదు. ✆ : 85004 98115, 99129 37996

■ ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి: 9063269246.

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520

■ మీ సొంత మండలాల్లో ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు మండల ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ 20,000+TA+DA. Qly: 10th, ఇంటర్, డిగ్రీ M/F. ✆ : 99536 29467

■ Wanted Supervisor in a Reputed spices company. Qua: B.Tech., (Mech.,) or Diploma. Exp: 2 yrs, Guntur. Cont: 73373 53344, Mail: shanker.divyaspices@gmail.com

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561

■ మాడ్యులర్ కిచెన్, ఎలివేషన్ గ్లాస్ & ACP వర్క్స్ కొరకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం అవసరం లేదు. సంప్ర: ✆ 9985153208, 96683 13007

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే రోజా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

సెక్యులరిజాన్ని రక్షించుకోవాలి



మాట్లాడుతున్న ది మోడ్రన్ నేషనలిస్ట్ ప్రతిక జాయింట్ ఎడిటర్ కుమరేశన్

పటమట(విజయవాడతూర్పు):సమాజంలో అభ్యుదయ, నాస్తిక, మానవవాద ఉద్యమాలు సెక్యులరిజాన్ని బలపరుస్తూ రక్షించుకోవాలని తమిళనాడుకు చెందిన ది మోడ్రన్ నేషనలిస్ట్ పత్రిక జాయింట్ ఎడిటర్ కుమరేశన్ అన్నారు. గోరా 120వ జయంతి, సరస్వతి గోరా 110వ జయంతి సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద ఉన్న నాస్తిక కేంద్రంలో అంతర్జాతీయ నాస్తిక మహాసభలు శనివారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కుమరేశన్ మాట్లాడారు. రాజ్యాంగం సెక్యులర్‌గా ఉన్నప్పటికీ ప్రభుత్వాలు మతవాద శక్తులకు లొంగిపోయి సెక్యులరిజానికి వక్రభాష్యాలు చెబుతున్నాయని తెలిపారు. సెక్యులరిజం పరంగా ప్రభుత్వ విధానాల్లో, చట్టసభల్లో ఏ విధమైన మత ప్రమేయం ఉండకూడదని చెప్పారు. కానీ ప్రభుత్వాలు పనిగట్టుకుని మతాన్ని ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. అమెరికాకు చెందిన ఫ్రీడమ్ ఫ్రమ్ రిలీజియన్ ఫౌండేషన్ కో–ఫౌండర్ డాన్ బర్కార్, జర్మనీకి చెందిన అమరదేవ్, ఇంగ్లాండ్‌కు చెందిన ఉత్తమ్ నిరుల, బ్రిటీష్ హైకమిషన్‌కు చెందిన శక్తి ఎడమరుకు, ఫెడరేషన్ ఆఫ్ నేషనలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేంద్ర నాయక్, మహారాష్ట్రకు చెందిన అంధశ్రద్ధ నిర్మూలన సమితి అధ్యక్షుడు అవినాష్ పాటిల్ నాస్తిక ఆవశ్యకతపై ప్రసంగించారు. అంతర్జాతీయ మానవవాద ఉద్యమాలు తదితర అంశాల గురించి చర్చాగోష్టులు నిర్వహించారు. డాక్టర్ నరేంద్ర నాయక్ మహాత్ముల గుట్టురట్టు చేస్తూ ప్రదర్శించిన మేజిక్ షో ఆకట్టుకుంది. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, నాస్తిక కేంద్రం చైర్మన్ డాక్టర్ సమరం, వికాస్ గోరా తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సైన్స్ కమిటీ అధ్యక్షుడిగా రాజశేఖర్

ఉంగుటూరు: జాతీయ సైన్స్ కాంగ్రెస్ కమిటీ కంప్యూటర్ విభాగం అధ్యక్షుడిగా ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కుర్రా రాజశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఆర్‌టీఎం విశ్వ విద్యాలయంలో 108వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ సదస్సు ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించారని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ ఈ సదస్సును ప్రారంభించారని చెప్పారు. సైంటిస్టులు, పరిశోధకులు, విద్యావేత్తలు తమ తమ రంగాల్లో పెంపొందించుకున్న పరిజ్ఞానాన్ని, నూతన ఆవిష్కరణలను ఈ సదస్సులో ప్రదర్శించారన్నారు. ప్రాముఖ్యత కలిగిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ కమిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగానికి తెలుగు బిడ్డ ఉషారామ కళాశాల డైరెక్టర్ కుర్రా రాజశేఖర్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చెప్పారు. రాజశేఖర్ బాపట్ల జిల్లా కర్రావారిపాలెంకు చెందిన శ్రీనివాస రావు, నాగేంద్రమ్మ దంపతుల కుమారుడు అని తెలిపారు. రైతు కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి 36 ఏళ్లుగా విద్యా వ్యవస్థలో ఉత్తమ సేవలు అందించారని వివరించారు. 30 మంది విద్యార్థులు ఆయన పర్యవేక్షణలో పీహెచ్‌డీ పట్టా పొందారని వెల్లడించారు. కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం రాజశేఖర్‌ను అభినందించారు.

ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్ర పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కోవెలమూడి నాని

నగరంపాలెం: వృద్ధ క్రీడాకారులు యువతకు ఆదర్శమని టీడీపీ నాయకుడు కోవెల మూడి నాని అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 40వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్ర పోటీలు శనివారం జరిగాయి. ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను విశాఖపట్నం, మెన్ చాంపియన్‌షిప్ గుంటూరు, మహిళ చాంపియన్‌షిప్‌ను పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా కైవసం చేసుకున్నట్లు ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్ర అధ్యక్షుడు లాల్ వజీర్ తెలిపారు. రవి, నజీర్, స్వరూప, కాలేషావలి, కోటేశ్వరరావు, కల్యాణ్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీల్లో మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున



న్యూకేటగిరీలో విజేతగా నిలిచిన నంద్యాల ఎడ్లజత రైతుకు నగదు బహుమతిని అందజేస్తున్న మంత్రి నాగార్జున, పక్కన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి/కొల్లిపర: రైతు, కౌలురైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. రైతులకు రూ.13,500 పెట్టుబడి సాయంతో వ్యవసాయానికి సమాయత్తం చేయటంతోపాటు పండించిన పంటను ఆర్‌బీకేల ద్వారా మద్దతు ధరకు కొనిపిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకు భరోసానిస్తున్నారని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలకు ఎప్పుడైనా పంటల నష్టం జరిగితే ఆదుకునేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటుచేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలోని కొల్లిపర–తూములూరు గ్రామాల మధ్య ప్రత్యేక ప్రాంగణంలో స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, అన్నాబత్తుని సత్యనారాయణ, గుదిబండి వెంకటరెడ్డి మెమోరియల్ ఒంగోలు జాతి వృషభరాజముల బండలాగుడు బల ప్రదర్శన పోటీలు మూడోరోజైన శనివారం కొనసాగాయి. సాయంత్రం సభకు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, వ్యవసాయం దండగ అనే రాజకీయనేతలున్న రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండగ చేస్తున్న సీఎం ఉన్నారని చెప్పారు. వ్యవసాయం చేసే రైతు, సుభిక్షంగా ఉండాలనేది జగన్ మోహన్‌రెడ్డి అభిమతమన్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల్నుంచి వచ్చిన ఎడ్ల జతలతో జరుగుతున్న పోటీలను గొప్పగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రశంసించారు. సభలో ముందురోజు రాత్రి వరకు కొనసాగిన న్యూ కేటగిరీలో విజేతలైన పశు పోషకులకు డాక్టర్ మేరుగ నాగార్జున, లావు శ్రీకృష్ణదేవరాయలు చేతులమీదుగా నగదు బహుమతులను అందజేశారు.

విజేతలకు బహుమతులు...

ఇదిలావుంటే ఈమని హరికోటిరెడ్డి, అల్లం బాపిరెడ్డి, చెంచల రామిరెడ్డి, ఈద హర్షవర్ధనరెడ్డి రెండోరోజు సబ్‌జూనియర్ కేటగిరీలో బండలాగుడు ప్రదర్శన పోటీలను ప్రారంభించారు. శనివారం మధ్యాహ్నం ఆరంభమైన పోటీలు రాత్రి పొద్దుపోయేవరకు కొనసాగాయి. అంతకుముందు సభలో శుక్రవారం జరిగిన న్యూ కేటగిరీ విభాగంలోని విజేతలైన ఎడ్ల జతల నిర్వాహకులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ విభాగంలో నంద్యాలకు చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎడ్ల జత 4260 అడుగుల దూరం లాగి ప్రథమస్థానంలో నిలిచి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. తెలంగాణ రాష్ట్రం హుజూర్‌నగర్ ఏఎస్‌పీ సుంకి సురేంద్రరెడ్డి, చేబ్రోలు మండల గ్రామం తోటపాలెంకు చెందిన రామినేని రత్తయ్యచౌదరి ఎడ్ల జత 3900 అడుగుల దూరం లాగి రెండో బహుమతిని గెలిచింది. ప్రకాశం జిల్లా కాజీపురం బేస్తవారిపేట ఎంపీపీ వేగినాటి ఓసురారెడ్డి, గుంటూరు జిల్లా ప్రత్తిపాడులోని పమిడి అంజయ్యచౌదరిల ఎడ్ల జత 3795.10 అడుగుల దూరం లాగి తృతీయ బహుమతిని దక్కించుకుంది. వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు ఆరిగ చంద్రారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, మన్నవ ప్రభాకర్, బూరెల దుర్గాప్రసాద్, తాడిబోయిన రమేష్, గంపల శివనాగేశ్వరరావు, నెర్ల కుటుంబరెడ్డి, చెంచల రామిరెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, గుదిబండి కృష్ణకిశోర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, అవుతు నారపరెడ్డి పాల్గొన్నారు.

గుంటూరు డివిజన్ మీదుగా ప్రత్యేక రైళ్లు

వివరాలు వెల్లడించిన సీనియర్ డీసీఎం ఆంజనేయులు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ ప్రయాణికులకు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్ల కేటాయింపు చేయడం జరిగిందని డివిజన్ సీనియర్ డీసీఎం ఆంజనేయులు శనివారం వెల్లడించారు. రైలు నెంబర్ 07607 మచిలీపట్నం–కర్నూల్ సిటీ రైలు గుంటూరు డివిజన్ మీదుగా ఈనెల 19వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నడుస్తుందని తెలిపారు. ఈ రైలు ప్రతి శనివారం, మంగళవారం, గురువారం అందుబాటులో ఉంటుందని, సాయంత్రం 5 గంటలకు మచిలీపట్నం నుంచి బయలు దేరి మరుసటి రోజు ఉదయం 6.30 గంటలకు కర్నూల్ సిటీ స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. రైలు నెంబర్ 07068 కర్నూల్ సిటీ–మచిలీపట్నం రైలు ఈనెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ఆది, బుధ, శుక్రవారాల్లో నడుస్తుందన్నారు. ఈ రైలు కర్నూల్ సిటీ స్టేషన్ నుంచి రాత్రి 8 గంటలకు బయలు దేరి మరుసటి రోజు ఉదయం 7.05 గంటలకు మచిలీపట్నం స్టేషన్‌కు చేరుకుంటుందని తెలియజేశారు. 07445 కాకినాడటౌన్–లింగంపల్లి ప్రత్యేక రైలు ఈనెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 27వ తేదీ వరకు ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో నడుస్తుందని తెలిపారు. ఈ రైలు రాత్రి 8.10 గంటలకు కాకినాడ టౌన్ స్టేషన్ నుంచి బయలు దేరి మరుసటి రోజు ఉదయం 9.15 గంటలకు లింగంపల్లి స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. 07446 లింగంపల్లి–కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు ఈనెల 21వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు ప్రతి మంగళ, గురు, శనివారాల్లో నడుస్తుందని తెలిపారు. ఈ రైలు సాయంత్రం 6.25 గంటలకు లింగంపల్లి స్టేషన్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.10 గంటలకు కాకినాడ టౌన్ స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. 07698 విజయవాడ–నాగర్‌సోల్ ప్రత్యేక రైలు ఈనెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 24వ తేదీ వరకు ప్రతి శుక్రవారం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ రైలు విజయవాడ నుంచి సాయంత్రం 4.15 గంటలకు బయలు దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 2.10 గంటలకు నాగర్‌సోల్ స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. 07699 నాగర్‌సోల్–విజయవాడ ప్రత్యేక రైలు ఈనెల 21వ తేదీ నుంచి ఫిబ్రవరి 25వ తేదీ వరకు ప్రతి శనివారం నడుస్తుందని తెలియజేశారు. ఈ రైలు రాత్రి 10 గంటలకు నాగర్‌సోల్ స్టేషన్ నుంచి బయలు దేరి మరుసటి రోజు సాయంత్రం 5.50 గంటలకు విజయవాడ స్టేషన్‌కు చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికులు గమనించి, సురక్షితమైన ప్రయాణం చేయాల్సిందిగా తెలియజేశారు.

సీపీఎస్ ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి

భట్టిప్రోలు: రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులందరూ పాక్షిక ఉప సంహరణ 25 శాతానికి దరఖాస్తు చేసుకోవాలని ఏపీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర కోశాధికారి గుర్రం మురళీమోహన్ శనివారం తెలిపారు. 2023 జనవరి ఒకటి నుంచి ఎన్ఎస్‌డీఎల్(నేషనల్ సెక్యూరిటీ డిపాజిట్ లిమిటెడ్) ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారని పేర్కొన్నారు. మారిన నూతన నిబంధనల ప్రకారం సర్టిఫికెట్లు, ఇల్లు, ప్లాట్ డాక్యుమెంట్స్, ఉన్నత చదువుల ఫీజు తాలూకు రసీదులు, వివాహం జరిగితే పెళ్లి కార్డు ఇలా తగిన ఆధారాలతో సంబంధిత స్థానిక ఉప ఖజానా కార్యాలయంలో అందజేయాలని మురళీ మోహన్ కోరారు.

టెన్నిస్ అంటే బాగా ఇష్టం

టెన్నిస్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సీఐడీ డీజీపీ పీవీ సునీల్‌కుమార్



టెన్నిస్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐడీ డీజీపీ సునీల్‌కుమార్

నగరంపాలెం: గుంటూరు టెన్నిస్ క్రీడాకారులతో మంచి అనుబంధం ఉందని సీఐడీ డీజీపీ పీవీ సునీల్‌కుమార్ అన్నారు. నగరంపాలెంలోని పోలీస్ టెన్నిస్ కోర్టులో గుంటూరు సీనియర్ టెన్నిస్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్విటేషనల్ డబుల్స్ టెన్నిస్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐడీ డీజీపీ సునీల్‌కుమార్ మాట్లాడుతూ టెన్నిస్ అంటే తనకు బాగా ఇష్టమని అన్నారు. జిల్లాలో టెన్నిస్ కోర్టులను ఏర్పాటుచేసి, టోర్నమెంట్‌లను నిర్వహించడం అభినందనీయ మని పేర్కొన్నారు. క్రీడలు తెలియని వారికి కూడా టెన్నిస్ ఆడే విధంగా వాతావరణం కల్పించారని అన్నారు. అనంతరం క్రీడాకారులను సీఐడీ డీజీపీకి పరిచయం చేశారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన క్రీడాకారులను ఆయన అభినందించారు. డీజీపీ కొద్దిసేపు టెన్నిస్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. నిర్వాహకుడు టీవీ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఈనెల 7, 8 9 తేదీల్లో పోలీస్ టెన్నిస్ కోర్టు, ఎల్‌వీఆర్ క్లబ్, లాంలోని డీపీఎస్‌లో పోటీలు జరుగుతాయని అన్నారు. 45, 55, 65 వయసు పురుషుల విభాగాల్లో కొనసాగుతాయనని పేర్కొన్నారు. టీవీ రావు, రామచంద్రరెడ్డి, పాల్‌మనోహర్, గుంటూరు ఏఆర్ ఏఎస్పీ కె.కోటేశ్వరరావు, విశ్రాంత ఎస్పీ సీహెచ్ చక్రపాణి, పాల్గొన్నారు.

కోర్టులు తేలుస్తాయి..

సీఐడీ నమోదు చేస్తున్న కేసులు అక్రమమా, సక్రమమైనవా అనేది కోర్టులు తెలుస్తాయని సీఐడీ డీజీపీ పీవీ సునీల్‌కుమార్ అన్నారు. గుంటూరు నగరంపాలెంలోని పోలీస్ టెన్నిస్ కోర్టులో గుంటూరు సీనియర్ టెన్నిస్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇన్విటేషనల్ డబుల్స్ టెన్నిస్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. సునీల్‌కుమార్ బాధ్యతలు చేపట్టాక సీఐడీ వెలుగులోకి రాలేదని, పరిస్థితులే వెలుగులోకి తీసుకువచ్చాయని పేర్కొన్నారు.

టెన్నిస్‌తో ఆరోగ్యం పదిలం

ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో సీనియర్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



క్రీడలను ప్రారంభించి, బెలూన్లను ఎగురవేస్తున్న కలెక్టర్, కమిషనర్ తదితరులు

నగరంపాలెం: టెన్నిస్ ఆడటం మంచి వ్యాయామమని, క్రమం తప్పకుండా ఆడితే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్స్ క్లబ్‌లోని టెన్నిస్ కోర్టుల్లో సీనియర్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌ను శనివారం జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సెంట్రల్ టాక్స్ (సీజీఎస్టీ) కమిషనర్ ఎం.ఆర్.ఆర్.రెడ్డి, రాష్ట్ర సమాచార కమిషనర్ పి.శామ్యూల్ జోనాథాన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టెన్నిస్ కోర్టుకు విచ్చేసిన క్రీడాకారులకు గుంటూరు గుర్తుండేలా అతిథ్యం ఉండాలని అన్నారు. క్లబ్ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు. సెంట్రల్ టాక్స్ కమిషనర్ ఎం.ఆర్.ఆర్.రెడ్డి మాట్లాడుతూ టెన్నిస్ ఆడటం వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ పి.శామ్యూల్‌జోనాథాన్ మాట్లాడుతూ ఆఫీసర్స్ క్లబ్‌కి టెన్నిస్ క్రీడలో ఎంతో చరిత్ర ఉందని అన్నారు. క్లబ్‌లోని టెన్నిస్ కోర్టులలో అంతర్జాతీయ క్రీడాకారులు ఆడిన విషయాలను గుర్తుచేశారు. క్లబ్ కార్యదర్శి, సెంట్రల్ టాక్స్ (సీజీఎస్టీ) ఏసీ సీహెచ్ విల్సన్‌బాబు మాట్లాడుతూ ఈ పోటీలు పురుషుల 35+, 45+, 55+, 65 + కేటగిరీల్లో డబుల్స్ ఈవెంట్లల్లో ఎన్టీఆర్ స్టేడియం, బీఆర్ స్టేడియం, ఎల్‌పీఎస్‌లో జరుగుతాయని అన్నారు. పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందిస్తామని తెలిపారు. ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో ప్రతిష్టాత్మకమైన టెన్నిస్ పోటీలు నిర్వర్తించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. నూతన పరిపాలన బ్లాక్‌ను అతిథులు ప్రారంభించగా, అనంతరం బెలూన్లను వదిలారు. టెన్నిస్ ఆడి ఆహూతులను అలరించారు. షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను కూడా ప్రారంభించి, సదుపాయాలను పరిశీలించారు. మాజీ కార్యదర్శి డాక్టర్ రసూల్, కె.రాజు, బాపిరెడ్డి, ఎస్పీ (పీఓటీ) శివారెడ్డి, గుంటూరు ఏఆర్ ఏఎస్పీ కె.కోటేశ్వర రావు, డాక్టర్ వై.షేక్, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్ డ్రైవ్

ఏఎన్‌యూ: డాక్టర్ వైఎస్సార్ ఏఎన్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించామని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ తౌసీఫ్ తెలిపారు. మేధా సర్వో డ్రైవర్స్ సంస్థ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించిందని చెప్పారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఆన్‌లైన్ ఎసెస్‌మెంట్ పరీక్షకు ఈసీఈ, ట్రిపుల్ ఈ బ్రాంచ్‌లకు చెందిన 109 మంది విద్యార్థులు, మెకానికల్, సీఎస్‌ఈ బ్రాంచ్‌లకు చెందిన 85 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష ఫలితాలను త్వరలో ప్రకటిస్తామని కంపెనీ హెచ్ఆర్ సాయి ప్రియాంక వెల్లడించారు. ఈ సంస్థ రైల్వేకు సంబంధించిన డిజైన్ అండ్ మాన్యుఫాక్చర్, వరల్డ్ క్లాస్ హైటెక్ ఎలక్ట్రానిక్స్ అప్లికేషన్స్, లోకో – మోటీవ్స్, ట్రైన్– సెట్స్, కోచస్, రైల్వే స్టేషన్స్ సంబంధించిన ప్రాజెక్టులు, అడ్వర్టయిజ్‌మెంట్లు చేస్తారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి సంవత్సరానికి రూ. 4.48 లక్షల ప్యాకేజీను ఆ సంస్థ చెల్లిస్తుందని చెప్పారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య పి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్ధయ్య, డీన్ ఆచార్య ఇ.శ్రీనివాసరెడ్డి సూచించారు.

అంతర్ జిల్లాల బైక్ దొంగలు అరెస్ట్

16 బైక్‌లు స్వాధీనం చేసుకున్న పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ స్రవంతిరాయ్

తెనాలిరూరల్: జల్సాలకు అలవాటు పడిన ఏడుగురు స్నేహితులు బైక్‌ల దొంగతనాలకు అలవాటు పడ్డారు. గుంటూరు, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో 16 బైక్‌లను అపహరించి అమ్మి సొమ్ము చేసుకుంటూ జల్సా చేస్తున్నారు. తమకొచ్చిన పక్కా సమాచారం మేరకు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, వాహనాలను రికవరీ చేశారు. తెనాలి డీఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుల వివరాలను డీఎస్పీ స్రవంతి రాయ్ తెలియజేశారు. కొల్లిపర గ్రామానికి చెందిన ఏడుగురు నిందితులు ఒక ముఠాగా ఏర్పడి మొత్తం మూడు జిల్లాల్లోని ఏడు పోలీస్ స్టేషన్ల పరిధిలో 16 చోట్ల 16 బైక్‌లను చోరీ చేసినట్లు తెలిపారు. ఇదంతా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే చేయడం గమనార్హం. కొల్లిపర గ్రామానికి చెందిన మల్లెల శోభన్ బాబు, తూమాటి శ్యామ్‌కుమార్, అమిరె ఆనంద కిషోర్, యార్లగడ్డ మహేష్, కంచెర్ల అవినాష్, పిల్లి సుధీర్, మంద్రు రాజ్‌కుమార్‌లు అంతా స్నేహితులు. వీరిలో మల్లెల శోభన్ బాబు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని కొయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో గంజాయి కేసులో నిందితుడిగా ఉండి, తప్పించుకు తిరుగుతున్నాడు. తన ఆరుగురు స్నేహితులతో కలిసి మద్యానికి, జల్సాలకు అలవాటు పడి వారిని దొంగతనాల బాట పట్టించాడు. గుంటూరు, కృష్ణా, బాపట్ల జిల్లాల పరిధిలో గత ఆరు నెలల నుంచి 16 మోటారుసైకిళ్లను చోరీ చేశారు. గుంటూరు జిల్లాలో కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు మోటర్ సైకిళ్లు, తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు, పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, తెనాలి త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకటి, బాపట్ల, ఎన్టీఆర్ కృష్ణా జిల్లాల్లోని కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, భట్టిప్రోలులో ఒకటి, విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్‌సైకిల్‌ను దొంగతనం చేశారు. వీరిపై ఆయా స్టేషన్ల పరిధిలో మొత్తం 16 కేసులు నమోదై ఉన్నాయి. నిందితుల కోసం ఆయా పోలీస్‌స్టేషన్ల పోలీసులు వెతుకుతుండగా వీరి కదలికలపై అనుమానంతో నిఘా ఉంచిన కొల్లిపర ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి వీరిని దావులూరు అడ్డరోడ్డు వద్ద శనివారం అదుపులోకి తీసుకుని చోరీ చేసిన 16 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 11 లక్షలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకుని బైక్‌లను రికవరీ చేసిన కొల్లిపర ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి, ఏఎస్ఐ ఎ.పోతురాజు, హెడ్ కానిస్టేబుల్ డి.శ్యామ్ కుమార్, జి.వెంకటేశ్వరరావు, బి.తాతారావు, సిబ్బంది ఎం.కూర్మారావు, వై.సాంబయ్య, వి.శివ శంకర్, హోంగార్డ్ కె.అశోక్‌లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

కేఎల్‌యూ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

- ఫిబ్రవరి 3 నుంచి రెండవ విడత ప్రవేశ పరీక్ష
- మెరిట్ విద్యార్థులకు రూ.100 కోట్ల ఉపకార వేతనాలు



ఫలితాలు విడుదల చేసిన కేఎల్ యూనివర్సిటీ ఉప కులపతి పార్థసారథి వర్మ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లలో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించి మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా డిసెంబర్ నెలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ తరువాత ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులను ప్రోత్సహించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో గత 12 సంవత్సరాలుగా దేశ వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటి విడత పరీక్షకు అనూహ్య స్పందన లభించిందని, దేశ వ్యాప్తంగా 50 వేల మందికి పైగా పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. కేఎల్‌యూ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలో మెరిట్ ర్యాంకుతో పాటు ఇంటర్ మార్కులు, జేఈఈ పరీక్షల్లో వచ్చిన పర్సెంటేజ్ ఆధారంగా తమ క్యాంపస్‌లలో ఇంజినీరింగ్ కోర్సులలో చేరాలనుకునే విద్యార్థులకు 10 నుంచి 100 శాతం ఫీజులో రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఫీజు రాయితీ కోసం ప్రతి ఏటా రూ. 100 కోట్ల మేర ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినట్లు పార్థసారథివర్మ తెలిపారు. యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండవ విడత ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 3 నుంచి 10 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తు, మెరిట్ స్కాలర్ షిప్ వంటి వివరాలతో పాటు యూనివర్సిటీ సాధిస్తున్న క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, జాతీయ స్థాయి అవార్డులు, వసతులు వంటి పూర్తి వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కేఎల్‌యూనివర్సిటీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా పొందవచ్చని చెప్పారు. సమావేశంలో యూనివర్సిటీ ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల నిర్వహణ కన్వీనర్ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో ఏఎన్‌యూకి పతకాల పంట

సాంస్కృతిక విభాగంలో ఆరు పతకాలు



సౌత్‌జోన్ యువజనోత్సవాలలో బహుమతులు సాధించిన ఏఎన్‌యూ సాంస్కృతిక బృంద సభ్యులతో టీం మేనేజర్లు డాక్టర్ రవిశంకర్ రెడ్డి, డాక్టర్ కన్యా కుమారి

ఏఎన్‌యూ: సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సాంస్కృతిక బృందం ఆరు పతకాలు సాధించిందని యువజనోత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య కె సునీత, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్ డాక్టర్ భవనం నాగకిషోర్ తెలిపారు. ఏఎన్‌యూ నుంచి 49 మందితో కూడిన సాంస్కృతిక బృందం ఈ పోటీలలో పాల్గొన్నారని పేర్కొన్నారు. శ్రీపద్మావతి యూనివర్సిటీ, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సంయుక్తంగా ఈనెల 3 నుంచి 7వ తేదీ వరకు తిరుపతిలో సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల యువజనోత్సవాలు నిర్వహించాయి. ఈ యువజనోత్సవాలలో 18 యూనివర్సిటీల సాంస్కృతిక బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో ఏఎన్‌యూ సాంస్కృతిక బృందం రంగోలి, ఇన్‌స్టాల్లేషన్(వేస్ట్ మెటీరియల్) అంశాలలలో బంగారు పతకాలను సాధించింది. స్పాట్ పెయింటింగ్‌లో మూడవ బహుమతి, కార్టూనింగ్‌లో నాల్గవ బహుమతి, మిమిక్రీ, కొల్లేజ్ అంశాలలో ఐదవ బహుమతి సాధించాయని తెలిపారు. బహుమతులు సాధించిన ఏఎన్‌యూ సాంస్కృతిక బృంద సభ్యులను వీసీ ఆచార్య పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ ఫోన్‌లో అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి యువజనోత్సవాలలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పతకాలు సాధించాలని సూచించారు. ఏఎన్‌యూ సాంస్కృతిక బృందానికి మేనేజర్లుగా ఫార్మసీ, ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులు డాక్టర్ రవిశంకర్ రెడ్డి, డాక్టర్ కన్యా కుమారి వ్యవహరించారు.



ఇన్‌స్టాల్లేషన్(వేస్ట్ మెటీరియల్)లో మొదటి బహుమతి సాధించిన ఏఎన్‌యూ కళారూపం

కుల జనగణనతోనే అన్ని కులాలకు న్యాయం

బీసీ హక్కుల చైతన్య ర్యాలీలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



చైతన్య ర్యాలీలో పాల్గొన్న కేసన శంకరరావు, వివిధ బీసీ సంఘాల నాయకులు

తెనాలి: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ ఉద్యమం–2 పేరుతో బీసీ హక్కుల కోసం చైతన్య ర్యాలీని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు నేతృత్వంలో తొలిగా గుంటూరు జిల్లా తెనాలిలో జరిపారు. మండల్ కమిషన్ సిఫార్సులను కేంద్రం అమలుచేయాలనీ, బీసీ కుల గణన చేపట్టాలనీ, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్లతో చేపట్టిన ఈ ర్యాలీ స్థానిక చినరావూరు పార్కు నుంచి శనివారం ప్రారంభమైంది. బోసురోడ్డు, గాంధీచౌక్, నెహ్రూరోడ్డు మీదుగా ఆర్టీసీ బస్‌స్టేషను వరకు కొనసాగింది. తొలుత జ్యోతిబా పూలే, బీపీ మండల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, గౌతు లచ్చన్న చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆరంభమైన ప్రదర్శనలో చేనేత, శాలివాహన కులవృత్తుల పరికరాలను ప్రదర్శించారు. కేసన శంకరరావు మాట్లాడుతూ ఓబీసీ కుల జనగణనతోనే సమస్త కులాలకు న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. ఇదే డిమాండ్‌తో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన జరిపినపుడు పెద్ద ఎత్తున మద్దతు లభించిందని గుర్తుచేశారు. అయినా కేంద్రప్రభుత్వం పట్టించుకోవటం లేదని, ఇందుకోసమే బీసీ చైతన్య ర్యాలీ పేరుతో నిరసనను తెలియజేస్తున్నామని చెప్పారు. ఇదే తరహాలో వివిధ రాష్ట్రాల్లో అనేక రూపాల్లో నిరసన వ్యక్తంచేస్తామన్నారు. సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాడి..సంపద వృద్ధికి జోడి

పాడి పంటలు సమృద్ధిగా ఉంటేనే.. అది గ్రామమైనా, దేశమైనా అభివృద్ధి చెందిందిగా లెక్క లోకి వస్తుంది. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధితో పాటు పాడిపరిశ్రమ వృద్ధికి ప్రభుత్వం ఎనలేని చర్యలు తీసుకుంటుంది. ఏటా లక్ష పెయ్యదూడల ఉత్పత్తే లక్ష్యంగా, తద్వారా పాడి రైతులను లక్షాధికారులను చేయడం, గ్రామాల్లో సిరిసంపదల పెంపే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని, శరవేగంగా అడుగులు వేస్తుంది. రాష్ట్రీయ గోకుల్ సౌజన్య పథకాన్ని సమర్థంగా అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోండగా, రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రభాగంలో ఉంది. – యడ్లపాడు

- రాష్ట్రంలో విజయవంతంగా పెయ్య దూడల పథకం
- ఏటా లక్ష పెయ్యదూడల ఉత్పత్తే లక్ష్యంగా ముందడుగు
- పాడిరైతు ఇంట సిరి సంపదలు, గ్రామాల అభివృద్ధే ధ్యేయం
- రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అమలు
- రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లాదే అగ్రస్థానం



తాడికొండ మండలం రావెల గ్రామంలో ఎద ఇంజెక్షన్ చేస్తున్న పశువైద్యులు



నంద్యాలలో లింగనిర్ధారణను పరిశీలిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్స్

రాష్ట్రంలో పశువుల సంఖ్య	ఆవులు	గేదెలు
49,41,813	19,11,759	30,30,054

పాల దిగుబడిని పెంచాలి. పాడిరంగాన్ని పరిశ్రమగా మార్చాలి. మేలుజాతి పశువుల్ని సంరక్షించాలి. వాటిని నమ్ముకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించాలి. అందుకు ప్రభుత్వం చేయూతను అందించాలి. వీటన్నింటికీ పరిష్కారంగా రాష్ట్ర ప్రభుత్వం పెయ్య దూడల పథకం అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రీయ గోకుల్ సౌజన్యంతో పెయ్య దూడలు పుట్టాలి – రైతన్నకు లక్ష్మీకళ పట్టాలనే నినాదంతో ఈ ఏడాది నుంచే రాష్ట్రంలో అమలు చేస్తోంది. పథకం కేంద్రానిదే అయినా తొలిగా అమల్లోకి తెచ్చి 90శాతానికి పైగా విజయవంతం చేసి దేశంలోనే ప్రథమస్థానంలో ఏపీని నిలిపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. దేశంలో రాష్ట్రం ప్రథమస్థానంలో ఉండగా, రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు అగ్రస్థానంలో ఉండటం విశేషం.

ఏడాది ఒక పడ్డదూడ పుట్టాలనే ఉద్దేశంతో

మేలుజాతి పశుఉత్పత్తి.. పాడిరంగం వృద్ధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ పర్యవేక్షిస్తుంది. పూణే నుంచి మేలుజాతి పశువులైన ముర్రా, జెర్సీ, గిర్, సాహీవాల్ వీర్యం జెర్సీక్రాస్, హెచ్‌ఎఫ్ వంటి ఆరోగ్యవంతమైన ఆంబోతుల లింగనిర్ధారిత వీర్యం సేకరిస్తుంది. అత్యాధునిక ల్యాబ్‌లో మేలుజాతి, ఆరోగ్యమైనవని ధ్రువీకరించే ప్రొజెనీ పరీక్షలు పూర్తయ్యాకనే వీటిని కొనుగోలు చేస్తుంది. తిరిగి రాష్ట్రంలోనూ ఎండ్రాలజీ ల్యాబ్‌లో మరోమారు పరీక్షలు నిర్వహిస్తోంది. కర్నూల్ జిల్లా భనవాసి, వైజాగ్‌లోని సెమన్ స్టాక్ ప్రొడక్షన్ యూనిట్ల ద్వారా 13 జిల్లాల్లోని పశువైద్యశాల, ఆర్‌బీకేలకు సెమన్ సరఫరా చేస్తుంది.

పూనాలో వీటి ఖరీదు ఒక స్ట్రా(ఎద ఇంజెక్షన్)

రాయితీ, భరోసా రెండూ ఎక్కువే...

రూ.1100 కాగా, రాష్ట్ర ప్రభుత్వం దానిని రూ.670 చొప్పున ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. పశువు ఒక ఎద ఇంజెక్షన్‌తో చూడి అవ్వొచ్చు. కాకపోవచ్చు. తొలిసారి ఫెయిల్ అయితే మరోసారి ఇంజెక్షన్‌ను ఉచితంగా చేస్తారు. అదికూడా ఫెయిల్ అయితే ఆ నష్టాన్ని ప్రభుత్వమే భరించి రైతు ఇచ్చిన మొత్తాన్ని తిరిగి అతని బ్యాంక్ ఖాతాకు జమచేస్తుంది. ఎద ఇంజెక్షన్ల వల్ల నూటిలో 7 నుంచి 8 వరకు మగవి(దున్నలు) పుట్టే ఆస్కారం ఉంది. అలా పుట్టిన పాడిరైతులకు కూడా వారు చెల్లించిన నగదును తిరిగి ఇచ్చేస్తూ పాడి రైతుల్ని ఎంతో ప్రోత్సహిస్తుంది.

ఐదేళ్ల కార్యక్రమం..

పెయ్య దూడల పథకం ఐదేళ్ల కార్యక్రమం. ఏడాదికి లక్ష దూడల్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా చేసుకుని రాష్ట్రంలో ఈ ఏడాది నవంబర్ నుంచి పథకాన్ని అమలు చేస్తుంది. ఉభయ గోదావరి, గుంటూరు, ప్రకాశం నెల్లూరు జిల్లాల్లో నల్లజాతి పశువులు అధికంగా ఉన్నందున ముర్రాజాతి సెమన్లు.. రాయలసీమ, ఉత్తర కోస్తా ప్రాంతాల్లో తెల్లజాతి అధికంగా కావడంతో అక్కడ జెర్సీ హెచ్‌ఎఫ్, జెర్సీక్రాస్, గిర్, సాహివాల్ జాతుల సెమన్లు పశువుల గర్భంలోకి ప్రవేశపెడుతున్నారు.



పెయ్య దూడల పథకం ద్వారా పుట్టించిన ముర్రాజాతి దూడ

అటు పశుసంపద.. ఇటు ప్రభుత్వ లక్ష్యం

ఈ విధంగా పుట్టించిన దూడలు 4 నుంచి 4.5 లీటర్ల వరకు పాలదిగుబడి ఇస్తాయి. వీటిలో వ్యాధి నిరోధక శక్తితో పాటు పాల దిగుబడిశాతం పెరిగి ఆదాయం రావడంతో రైతులు పాడిపరిశ్రమకు ఆసక్తి చూపుతారు. దీంతో పశువృద్ధి, పాడిరంగం మరింత మెరుగవుతుంది. తరిగిపోతున్న పశుసంపద పెరుగుతుంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

దూడ ఏదైనా పాడిరైతుకు ప్రయోజనమే..

ప్రస్తుత మార్కెట్‌లో మేలుజాతి దున్నకు రూ.లక్ష, అదే వడ్డకు రూ.3 లక్షల గిరాకీ ఉంది. చూడి పశువు ఈతలో దున్న, వడ్డకు దేనికి జన్మనిచ్చినా పాడి రైతుకు ఎలాంటి నష్టం ఉండదు. రైతులు వీటి కోసం ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేదు. మొబైల్ క్యాన్లలోనే ఎద ఇంజెక్షన్లు నిల్వ చేయడంతో తమ ఊరిలోని పశువైద్యశాల, ఆర్‌బీకేలను సంప్రదిస్తే 24 గంటల్లో ఎద ఇంజెక్షన్లను నేరుగా ఇంటికి తెచ్చి చేస్తారు. నగదు చెల్లింపు కూడా రైతుఖాతా నుంచే లావాదేవీలు ఉంటాయి కనుక అంతా పారదర్శకంగా పథకం అమలు చేస్తున్నారు.

అన్ని జిల్లాలకు వీర్యం సరఫరా

ఈ పథకం ద్వారా నిర్ధారిత వీర్యం ఒక లక్ష ఇంజక్షన్ల మేర తీసుకురాగా, వీటిలో 50 వేల ఇంజక్షన్లు అన్ని జిల్లాలకు సరఫరా చేసి 23 వేల పశువులకు వేయడం జరిగింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో 8వేల పశువులకు 16 వేల ఇంజక్షన్లను రాగా, వీటిలో 2008 పశువులకు వేయగా, ఇప్పటికే 300 పశువులు చూడితో ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.



కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపిస్తున్న ఎక్స్, వై క్రోమోజోన్స్

గ్రామ సంపద పెంచేందుకు మార్గం..



కత్రిమ గర్భధారణ పాత విధానంతో ఒక గ్రామంలో 400 పశువుల్లో, కృత్రిమ గర్భధారణ చేయిస్తే 200 దూడలు ఆడ, మగదూడలు సమానంగా పుడుతున్నాయి. పశుపోషణే జీవనాధారంగా చేసుకున్న రైతులకు మగదూడల వల్ల డైరీఫామ్స్ నిర్వహణ భారమవుతుంది. దీనికి పరిష్కారంగా లింగనిర్ధారిత వీర్యం పశువుల్లో వేస్తే ఖచ్చితంగా 90 పెయ్యదూడలు పుడతాయి. అవి పెరిగి కట్టిన తర్వాత మూడేళ్లకు విక్రయిస్తే ఒక్కొక్కటీ రూ.లక్ష ధర వస్తుంది. ఇలా ఆ గ్రామంలో మూడేళ్లకు సుమారు రూ.2 కోట్ల సంపద పెరిగినట్లే. గ్రామ సంపద పెంచేందుకు ఇదో ఉత్తమ మార్గంగా ప్రభుత్వ ఎంచుకుంది.

– శ్రీనివాసరావు, సీఈఓ, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ

చేనేత భవనం.. శరవేగం



శరవేగంగా జరుగుతున్న వైఎస్సార్, ప్రగడ కోటయ్య చేనేత భవన నిర్మాణ పనులు

- రూ.3.90 కోట్లతో పాతబస్టాండ్ ఆవరణలో నిర్మాణం
- నగర ముఖద్వారంలో నేతన్న, మగ్గం విగ్రహాలు ఏర్పాటు
- ఎమ్మెల్యే ఆర్కే నిరంతర పర్యవేక్షణ, సూచనలతో రూపు దిద్దుకుంటున్న భవనం



చేనేత భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)

మంగళగిరి: నగరం నడిబొడ్డున పాతబస్టాండ్ ఆవరణలో దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, చేనేత సూరీడుగా ప్రసిద్ధి గాంచిన ప్రగడ కోటయ్య చేనేత భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. తెనాలి రోడ్డు విస్తరణ చేసేందుకు ఆ రోడ్డు పక్కనున్న చేనేత దుకాణ వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా వైఎస్సార్, ప్రగడ కోటయ్య చేనేత భవన్‌లో దుకాణాలు కేటాయించి చేనేత విక్రయ మార్కెట్ ఒకే చోట ఉండేలా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) చొరవతో అధికారులు చేనేత భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే తొలి అంతస్తు పూర్తి కాగా మిగిలిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పనులను పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి తెనాలి రోడ్డు విస్తరణ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

చేనేత ఖ్యాతిని చాటేలా..

రూ 3.90 కోట్లతో నాలుగు అంతస్తులలో 50 దుకాణాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. గౌతమబుద్ధా రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన నేపథ్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుటగల భాగవతుల వారి వీధి విస్తరణ పనులు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాక చేనేత పరిశ్రమను మంగళగిరి – తాడేపల్లి నగరంలో చిరస్థాయిగా నిలిచేలా నగర ముఖద్వారం ఎన్ఆర్ఐ జంక్షన్ వద్ద నేతన్న, మగ్గం విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

శరవేగంగా భవన నిర్మాణ పనులు...



నగరంలో ప్రధానంగా రోడ్ల విస్తరణతో పాటు మౌలికవసతుల కల్పనపై దృష్టిసారించాం. గౌతమబుద్ధా రోడ్డు విస్తరణ పూర్తికాగా త్వరలోనే నగరం నుంచి జాతీయరహదారికి కలిపేలా రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. డాక్టర్ వైఎస్సార్, ప్రగడ కోటయ్య చేనేత భవన్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి తెనాలి రోడ్డు విస్తరణ పనులు చేపడతాం. ఎన్ఆర్ఐ జంక్షన్‌లో నేతన్న, మగ్గం విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

– యు.శారదాదేవి, ఎంటీఎంసీ కమిషనర్

ఫోన్ పోతే.. హాయ్ !

- మొబైల్ దొంగిలించినా ఇట్టే పట్టేయొచ్చు
- పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు 'హాయ్' అంటూ మెసేజ్ చేస్తే చాలు
- రంగంలోకి పోలీస్ ఐటీ కోర్ టీం
- మొబైల్ ఏ ప్రాంతంలో ఉందో జీపీఎస్ ద్వారా గుర్తింపు

'రమేష్ బాపట్ల నుంచి చీరాలకు బస్సులో బయల్దేరాడు. స్నేహితుడితో మొబైల్‌లో కాసేపు పిచ్చాపాటి మాట్లాడి.. అనంతరం ఫేస్‌బుక్ నోటిఫికేషన్స్ చూస్తూ, వాట్సాప్ చాటింగ్ చేస్తూ నిద్రలోకి జారుకున్నాడు. ఇంకాసేపటికి గమ్యస్థానం వచ్చేసింది. గబగబా లేచి బస్సు దిగి, అలవాటుగా ఫోన్ తీసేందుకు జేబులో చెయ్యిపెట్టగా, ఫోన్ కనిపించలేదు. హడావుడిగా బస్సులోకి వెళ్లి, అంతా వెదికినా ప్రయోజనం లేదు. ఫోన్ పోయిందనుకుని నిర్ధారించుకుని, పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేద్దామనుకున్నాడు. ఈలోపు గత అనుభవాలు గుర్తొచ్చి, ఆగిపోయాడు. ఫోన్ అవసరమే కానీ ఫిర్యాదు చేసినంతమాత్రానా దొరుకుతుందా అనుకుంటూ.. నిరాశగా వెనుదిరిగాడు'. ఇటువంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు.. పోగొట్టుకున్న ఫోన్‌ను సులువుగా కనిపెట్టేందుకు, అందులోని విలువైన డేటాను భద్రం చేసేందుకు బాపట్ల జిల్లా పోలీసు యంత్రాంగం సరికొత్త పరిష్కారాన్ని కనిపెట్టింది.

బాపట్లటౌన్: నేడు అన్నివర్గాలవారికి మొబైల్ ఫోన్ దగ్గర లేనిదే రోజు గడవదు అన్నట్లుగా తయారైంది పరిస్థితి. అదేవిధంగా రోజువారీ జీవనంలో కూడా మొబైల్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సులువుగా ఫొటోలు, వీడియోలు పంపడం నుంచి ఎంతదూరంలో ఉన్నా అవతలివారితో ముఖాముఖిగా మాట్లాడడం.. రకరకాల బిల్లులు చెల్లించడం వరకు మొబైల్స్ సేవలు ఎన్నో.. అయితే ఫోన్ పోవడం, పోగొట్టుకోవడం అందరి సమస్యే.. ఫోన్ పోవడం అటుంచి, అందులో నిక్షిప్తం చేసిన విలువైన సమాచారం, ఫ్యామిలీ ఫొటోలు, వీడియోల లాంటి డేటా అసాంఘిక వ్యక్తుల చేతిలో పడితే అది మరింత ప్రమాదకరం కాగలదు. అయితే ఇకపై ఫోన్ పోగొట్టుకున్నవారెవ్వరూ బాధపడనక్కర్లేదు. బాపట్ల జిల్లా పోలీసులు ఇందుకోసం సులువైన వ్యవస్థను రూపొందించారు. ఫోన్ పోయిన వెంటనే వేరే ఇతర ఏ మొబైల్ నుంచైనా పోలీస్ వాట్సాప్ నెంబర్‌కు హాయ్ అని మెసెజ్ పంపిస్తే చాలు మొబైల్ ట్రాకర్ రంగంలోకి దిగిపోతుంది. మీ ఫోన్ ఎక్కుడున్నా.. ఇట్టే కనిపెట్టి, మీకు అందించే ఏర్పాటు చేస్తుంది.

8778777833 నంబరుకు 'హాయ్' మెసేజ్ పంపితే చాలు..

మొబైల్ పోగొట్టుకున్న వెంటనే వేరే ఏదైనా మొబైల్ నంబరు నుంచి పోలీస్ వాట్సాప్ నెంబర్ 8778777833కు 'హాయ్' అని మెసేజ్ పెడితే చాలు. మరుక్షణమే మొబైల్ ట్రాకర్ లింక్ వస్తోంది. ఆ లింక్ క్లిక్ చేసి బాధితుడి వివరాలతో పాటు మొబైల్ వివరాలు, ఏ ప్రాంతంలో పోగొట్టుకున్నారు.. తదితర వివరాలను నమోదు చేయాలి. నమోదైన కొన్ని సెకన్లలోనే పోలీస్ ఐటీ కోర్ టీంకి బాధితుడు పోగొట్టుకున్న మొబైల్ వివరాలు అందు తాయి. దీంతో ఒక వైపు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అవుతుంది. మరో వైపు పోలీస్ ఐటీ కోర్ టీంకి పోగొట్టుకున్న మొబైల్ వివరాలు అందుతాయి. దొంగిలించిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఎక్కడుందో త్వరితగతిన కనిపెట్టేస్తారు. వారి దగ్గర ఉన్న నూతన సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్‌ను ట్రేస్ చేస్తారు. ఈఎంఐ కోడ్, మొబైల్ సిగ్నల్స్ ఆధారంగా పోయిన మొబైల్ ప్రస్తుతం ఎక్కడ ఉందో ఆ ప్రాంతాన్ని త్వరితగతిన కనిపెట్టేస్తారు.



మొబైల్‌లో లింక్ క్లిక్ చేయగానే ఓపెన్ అయ్యే మిస్సింగ్ మొబైల్ కంప్లైంట్ ఫామ్

ఫిర్యాదు చేయడం ఇలా..

- వేరే ఇతర ఏ మొబైల్ నుంచైనా బాపట్ల జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 8778777833 కు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి.
- వెంటనే ఫోన్‌కు లింక్ వస్తుంది.
- లింక్ క్లిక్‌చేసి మొబైల్ వివరాలు, ఎక్కడ దొంగిలించబడింది, లేదంటే ఎక్కడ పోగొట్టుకున్నారు? ఆ ప్రాంతం వివరాలు, ఫిర్యాదుదారుని వివరాలు, ఫోన్ నెంబర్ నమోదు చేయాలి. అదే విధంగా ఎవరిమీదైనా అనుమానం ఉంటే వారి పేరు, ఫోన్ నెంబర్ కూడా నమోదు చేసి సబ్‌మిట్ చేయాలి.
- అంతే పూర్తి వివరాలు ఐటీ కోర్ టీంకి చేరతాయి. నేరుగా వారే మీకు ఫోన్‌చేసి అదనపు సమాచారం తీసుకుంటారు.



బాపట్ల పోలీసులు రూపొందించిన పోస్టర్

అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానం



రోజువారీ దినచర్యలో భాగంగా, వృత్తిరీత్యా, వ్యక్తిగత పనుల్లో పడి మొబైల్ ఫోన్ మర్చిపోవడం, పోగొట్టుకోవడం జరుగుతుంది. అలాంటి బాధితులందరూ పోలీసు స్టేషన్‌లో త్వరితగతిన ఫిర్యాదులు ఇవ్వాలనే ఈ నూతన సాంకేతికతను అందుబాటులోకి తెచ్చాం. త్వరితగతిన బాధితులకు పోగొట్టుకున్న మొబైల్‌లను అందజేసేందుకు కృషిచేస్తున్నాం. ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి పోలీసులు ఎల్లప్పుడూ మీ ముందుంటారు. మొబైల్ పోగొట్టుకున్న వారు ఉంటే ఈ సేవలను సద్వినియోగం చేసుకుంటే తిరిగిపొందే అవకాశం ఉంటుంది.

– వకుల్‌జిందాల్, ఎస్పీ, బాపట్ల

నో టైం వేస్ట్.. ఇంట్లోనే టెస్ట్

- అందుబాటులో ఆధునిక వైద్య పరీక్ష పరికరాలు
- త్వరితగతిన వ్యాధి నిర్ధారణ

గుంటూరు మెడికల్: ఆధునిక వైద్య విజ్ఞానం అందుబాటులోకి రావడంతో రోగులకు మెరుగైన వైద్య సేవలు చేరువ అయ్యాయి. బీపీ, షుగర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులకు క్రమం తప్పకుండా వ్యాధినిర్ధారణ పరీక్షలు అవసరం అవుతాయి. వాటి నిర్ధారణ కోసం క్లినిక్‌లకు పరిగెత్తే పని లేకుండా ఇంట్లోనే వ్యాధి నిర్ధారణ చేసుకునే ఆధునిక వైద్య పరికరాలు నేడు గుంటూరులో లభ్యం అవుతున్నాయి. ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణతో పాటు కొన్ని నిమిషాల వ్యవధిలోనే వ్యాధి నిర్ధారణ జరుగుతుంది. దీంతో సమయం, డబ్బు ఆదా అవుతాయి. కరోనా ప్రారంభమైన పిదప ప్రజల్లో ఆరోగ్యంపై బాగా అవగాహన పెరిగి ప్రతి చిన్నదానికి ఆసుపత్రులకు పరుగులు తీయకుండా ఇంట్లో వైద్య పరీక్షలు చేసుకుంటున్నారు.

ఎలక్ట్రానిక్ బీపీ మీటర్లు



రోజు రోజుకు బీపీ బాధితుల సంఖ్య అధికమవుతుంది. ప్రతి రోజు బీపీ ఎంతుందో తెలుసుకుని బీపీ నియంత్రణ కోసం మందులు వాడాల్సి ఉంటుంది. బీపీ నిర్ధారణ కోసం ఆసుపత్రి వెళ్ళే పని లేకుండా ఇంట్లోనే పరీక్ష చేసుకునేందుకు ఎలక్ట్రానిక్ బీపీ ఆపరేటర్లు నేడు మార్కెట్‌లో లభిస్తున్నాయి. ఆపరేటర్ స్విచ్ ఆన్ చేయ్యగానే ఒక్కనిమిషంలోనే రక్తపోటు, గుండె కొట్టుకునే వేగం కూడా తెలిసి పోతుంది. ఓమ్రాన్, మెడిగోల్డ్, ఇన్ని, యూ కంట్రోల్ తదితర కంపెనీల డిజిటల్ ఆపరేటర్ల మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

షుగర్ బాధితుల కోసం...

దీర్ఘకాలిక వ్యాధిగా షుగర్ మనుషులను వేధిస్తుంది. క్రమం తప్పకుండా రక్తంలో షుగర్ శాతం తెలుసుకుని దానిని అదుపులో పెట్టుకోవాలి. లేని పక్షంలో శరీరంలో షుగర్ లెవల్స్ పెరిగిపోయి గుండె, కిడ్నీ, కళ్లు తదితర శరీర అవయవాలు పాడయ్యే ప్రమాదం ఉంది. ప్రతి రోజూ ఆస్పత్రికి వెళ్లి వైద్యుడికి చూపించుకుని రక్తపరీక్షలు చేయించుకుని రిపోర్టు చూపించుకుని తిరిగి ఇంటికి వచ్చే సరికి బాధితులు వ్యయప్రయాసలకు గురికావాల్సి వస్తుంది. ఆధునిక గ్లూకోమీటర్స్ నేడు మార్కెట్‌లో లభిస్తున్నాయి. వీటి సహాయంతో కేవలం సెకన్ల వ్యవధిలోనే రక్తంలో షుగర్ లెవల్స్ తెలుసుకోవచ్చు. సూది గుచ్చుకున్నంత నొప్పి మాత్రమే రోగికి ఉంటుంది. ఎక్కువ రక్తం తీయకుండానే కేవలం ఒక్క చుక్క రక్తంతోనే షుగర్ తెలుసుకోవచ్చు. గ్లూకో కార్డ్, ఆక్యురే, బేయర్, జాన్సన్ అండ్ జాన్సన్, వన్‌టచ్ తదితర కంపెనీల గ్లూకోమీటర్లు లభిస్తున్నాయి.



ఆస్తమా రోగుల కోసం...



చలికాలంలో రోగులను బాగా వేధించే సమస్య ఆస్తమా. పిల్లలు, వృద్ధులు ఎంతో ఇబ్బంది పడిపోతారు. రాత్రి వేళల్లో నిద్రపోయేందుకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి సమయంలో ఆస్పత్రులకు పరుగులు తీయాల్సి వస్తుంది. ఆస్పత్రులకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి ఊపిరితిత్తుల్లో ఉన్న ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించేందుకు నెబిలేజర్ వైద్య పరికరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. యాక్యూరా, ఓమ్రాన్ కంపెనీల నెబిలేజర్స్ మార్కెట్‌లు అందుబాటులో ఉన్నాయి.

గర్భ నిర్ధారణ పరీక్ష



గర్భం వచ్చిందా లేదా అని నిర్ధారణ చేసే పరీక్షను ఇళ్ల వద్దే చేసుకోవచ్చు. వన్‌స్టెప్ ప్రెగ్నెన్సీ టెస్ట్ డివైజ్ ద్వారా ఈ పరీక్ష చాలా సులువుగా చేయవచ్చు. యూరిన్‌ను ఒక చుక్క స్ట్రిప్‌పై వేస్తే దానిపై ఎర్రగీత ఒక్కటి కనిపిస్తే గర్భం రానట్టు లెక్క. రెండు ఎర్రటి గీతలు కనిపిస్తే గర్భం వచ్చినట్లు.

పడకపై ఉండే బాధితుల కోసం....



పక్షవాతం వచ్చి నడవలేకుండా మంచానికే పరిమితమయ్యే వారికి, రోడ్డు ప్రమాదాల్లో గాయపడి వెన్నుపూస దెబ్బతిని మంచం దిగలేని వారికి మల, మూత్ర విసర్జనకు తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు ఎంతో కష్టపడాల్సి వస్తుంది. బాధితులు కూడా మంచం మీద నుంచి ఎక్కడకు వెళ్లలేకుండా గదిలోనే ఉండిపోవాల్సి వస్తుంది. వారి సమస్యలకు చెక్ పెట్టేందుకు నేడు ఆధునిక వీల్‌చైర్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిల్లో మల, మూత్రాలను పట్టేందుకు కింద భాగంలో చిన్న బకెట్‌లు అమర్చుతారు. వాటిని వినియోగించిన పిదప శుభ్రం చేసి పెట్టవచ్చు. మడత కుర్చీలపై పండుకున్న మాదిరిగా నడుం వాల్చుకుని పడుకునే సౌకర్యం కూడా ఉన్న వీల్‌చైర్స్ ఉన్నాయి. అధిక బరువున్న వారు సుమారు 150 కిలోల వారు సైతం వీటిపై కూర్చునే విధంగా ధృఢంగా, సౌకర్యం వంతంగా వీటిని తయారు చేశారు.

వైద్యుల పర్యవేక్షణ ఉండాలి



బీపీ, షుగర్‌లాంటి జబ్బులకు ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రావటం చాలా శుభపరిణామం. రోగులు ప్రతి రోజూ ఈ పరీక్షలు చేయించుకోవాలి కాబట్టి ఇళ్లవద్దే కొన్ని నిమిషాల వ్యవధిలో రిపోర్టు తెలుసుకునేలా అవకాశం ఉంటుంది. ఆధునిక వైద్య పరికరాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఇళ్లవద్దే కొన్ని రకాల వైద్యపరీక్షలు స్వయంగా క్షణాల్లో తెలుసుకుని మందులు తీసుకోవటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. అయితే అప్పుడప్పుడు దీర్ఘకాలిక రోగులు వైద్యులను సంప్రదించి వారి పర్యవేక్షణలో మందులు వాడుతూ ఉంటే వారి ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా ఉండదు.

– డాక్టర్ ఉప్పుటూరి అంజిత్, కార్డియాలజిస్టు

క్లుప్తంగా

కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

పాత గుంటూరు: ఆర్. అగ్రహారం శ్రీ రామనామ క్షేత్రంలో శ్రీ రామనామ సంకీర్తన సంఘం ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో శనివారం శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు కల్యాణ విశేషాల్ని విశేషంగా పాల్గొన్న భక్తులకు వివరిస్తూ, కల్యాణాన్ని నిర్వహించారు. విశేష హారతి, మంత్ర పుష్పం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

నేటి నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

పాత గుంటూరు: లక్ష్మీపురంలోని శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో 8వ తేదీ నుంచి 12 వరకు 176వ సద్గురు శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సహాయ కార్యదర్శులు ఎస్. గిరిజాశంకర్, వి. కృష్ణ కిశోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8న ఉదయం 9 గంటలకు ప్రారంభ సభ, సాయంత్రం 6 గంటల నుంచి గాత్ర కచేరి, 9న వయోలిన్ కచేరి, 10న గాత్ర కచేరి, 11న గాత్ర కచేరి, 12న ఉదయం శ్రీ త్యాగరాజ స్వామికి అభిషేకార్చనలు, పంచరత్న సేవ విశేషంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం ఆంజనేయ ఉత్సవంతో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. కార్యక్రమాల్లో కళాకారులు, సంగీతాభిమానులు పాల్గొనాలని వారు కోరారు.

నేడు బ్రాహ్మణ మహాసభ

పట్నంబజారు: అర్చక, బ్రాహ్మణ సమస్యల పరిష్కార సాధనకు ఆదివారం బ్రాహ్మణ ప్రతినిధుల మహాసభ జరగనున్నట్లు 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), బ్రాహ్మణ నేత టి. విజయకృష్ణ చెప్పారు. బ్రాడీపేటలోని వారి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బృందావన్ గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో ఆదివారం ఉదయం 9 గంటలకు సభ జరుగుతుందని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, ఆయన వారసుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే బ్రాహ్మణులకు ప్రథమ ప్రాధాన్యతిచ్చారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం బ్రాహ్మణుల్ని అవమానాలు, వేధింపులకు గురి చేసిందని ఆరోపించారు. ఆదివారం సభకు ప్రజాప్రతినిధులు, పలువురు బ్రాహ్మణ ముఖ్య నేతలు హాజరు కానున్నట్లు చెప్పారు. సభకు బ్రాహ్మణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

మైనర్‌ను వివాహం చేసుకున్న బాలుడిపై కేసు

గుంటూరు ఈస్ట్: మైనర్ బాలికను బాలుడు వివాహం చేసుకున్న ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. మల్లికార్జునపేటకు చెందిన ఓ మైనర్ బాలికను శ్రీనగర్‌కు చెందిన మైనర్ బాలుడు ప్రేమించి, పెద్దలకు తెలియకుండా తీసుకెళ్లి వివాహం చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుల దూషణపై కేసు నమోదు

మహిళను కులం పేరుతో దూషించిన ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. బ్రాడీపేట 2వ లైనులోని ఓ జ్యూయలరీ కార్యాలయంలో జోగి దివ్య నాలుగేళ్లుగా మేనేజరుగా పని చేస్తున్నారు. నాగరాజు, బాలాజీసింగ్‌లు శనివారం కార్యాలయానికి వచ్చి తమకు రావాల్సిన డబ్బు విషయమై మేనేజర్ దివ్యతో మాట్లాడారు. మాటామాటా పెరిగి వాగ్వివాదం జరిగింది. నాగరాజు, బాలాసింగ్‌లు దివ్యను కులం పేరుతో దూషించారు. పైగా వాట్సాప్‌లో అసభ్యకరమైన మెసేజ్‌లు పెట్టి, రూ. 40 లక్షలు డిమాండ్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



ఉచిత వైద్య శిబిరంలో మాట్లాడుతున్న సర్పంచ్ శిరీష తదితరులు

గుంటూరు రూరల్: ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై శ్రద్ధ అవసరమని జొన్నలగడ్డ గ్రామ సర్పంచ్ మబ్బు శిరీష తెలిపారు. గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ గ్రామాల్లోనూ ఫ్యామిలీ డాక్టర్ ద్వారా సేవలందిస్తున్నారని తెలిపారు. గ్రామస్తులంతా వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. డాక్టర్ మోహనరావు మాట్లాడుతూ గ్రామంలోని విలేజ్ క్లినిక్‌లో అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం. వాసుదేవరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ గుంటూరులో భాగస్వాములు కావాలి

మేయర్ కావటి, నగర కమిషనర్ కీర్తి చేకూరి



స్వచ్ఛత అవార్డులను అందజేస్తున్న మేయర్ కావటి, నగర కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: స్వచ్ఛ గుంటూరు, ఆరోగ్య గుంటూరుగా నగరాన్ని మార్చుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు పిలుపునిచ్చారు. నగర పాలక సంస్థ కాన్ఫరెన్స్ హాలులో శనివారం వివిధ విభాగాల్లో స్వచ్ఛత పాటించడంలో ఆదర్శంగా నిలిచిన పలువురికి అవార్డుల్ని కమిషనర్ కీర్తి చేకూరితో కలసి అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి మెరుగైన ర్యాంకు తీసుకురావడానికి ప్రజలందరూ నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. త్వరలో ఇంటింటి చెత్త సేకరణకు వీలుగా 220 ఈ-ఆటోలు కూడా అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్- 2023లో గుంటూరు నగరం గత ఏడాదితో పోల్చితే ఉత్తమ ర్యాంకు సాధించడానికి నగరపాలక సంస్థ విస్తృత చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అన్ని వర్గాల్ని భాగస్వాముల్ని చేయడంలో భాగంగా విద్యా సంస్థలు, ఆసుపత్రులు, అపార్ట్‌మెంట్లు, రెస్టారెంట్లకు స్వచ్ఛతపై పోటీలు నిర్వహించినట్లు చెప్పారు.

పోటీల్లో విజేతలు

డ్రాయింగ్‌లో మొదటి మూడు స్థానాల్లో పి. త్రిష (సెయింట్ జోసెఫ్స్ స్కూల్), ఓ. సాయికృష్ణ, (కె.యస్.ఆర్.టి మున్సిపల్ స్కూల్), సీహెచ్ స్నేహ శ్రీలత (శ్రీ సరస్వతి విద్యానికేతన్), వక్తృత్వంలో వరుసగా యస్.శాలిని (విజ్ఞాన్ డిగ్రీ కాలేజీ), పి.యశస్వి (సెయింట్ జోసెఫ్స్ స్కూల్), యస్‌కే రియాజ్ (కె.యస్.ఆర్.టి మున్సిపల్ స్కూల్), వ్యాస రచనలో వరుసగా ఏ.పవన్ చంద్ (సెయింట్ ఇగ్నేషియస్ స్కూల్), యస్‌కే. ఖషిఫా (విజ్ఞాన్ విద్యాలయం), కె.మహేందర్‌రెడ్డి (భాష్యం స్కూల్), వాల్ పెయింటింగ్‌లో వరుసగా అప్పలనాయుడు, శివ బ్రహ్మచారి (ఏయన్‌యూ), రమేష్, ఔదార్య, వైష్ణవి (ఏయన్‌యూ), షార్ట్ ఫిలింలో వరుసగా కుసుమ, ఉదయశ్రీ (సెయింట్ ఆన్స్ కాలేజీ ఫర్ ఉమెన్) సుబ్బారావు, బాబు నాయక్, సుహానా గ్రూప్ (సెయింట్ ఆన్స్ కాలేజీ ఫర్ ఉమెన్) విజేతలుగా నిలిచారు. స్వచ్ఛ స్కూలులో వరుసగా శ్రీ పాటిబండ్ల సీతారామయ్య స్కూల్, సెయింట్ జోసెఫ్స్ స్కూల్, సెయింట్ ఆన్స్ కాలేజీ ఫర్ ఉమెన్, స్వచ్ఛ హాస్పిటల్స్‌లో వరుసగా సెయింట్ జోసెఫ్స్ జనరల్ హాస్పిటల్, ఉదయ హాస్పిటల్స్, సాయి భాస్కర్ హాస్పిటల్స్, స్వచ్ఛ ఆర్‌డబ్ల్యూఏలో వరుసగా ప్రభుదాస్(తేజ టౌన్ షిప్), ఫరుద్దీన్(అభినందన టవర్స్), ఆదినారాయణ(శిల్పారామ ఒలింపిక్ టవర్స్), స్వచ్ఛ స్వయం సహాయక సంఘాలు వరుసగా గుల్జార్ (మదీనా గ్రూప్), వనజాక్షి(జయం గ్రూప్), ధనరాజ్య లక్ష్మి (చంద్రిక గ్రూప్), స్వచ్ఛ హోటల్స్‌లో వరుసగా వెల్ కమ్ హోటల్స్ ఐటీసీ, వెంకటేష్ గ్రాండ్, టోమాటోస్ రెస్టారెంట్ నిలిచాయి. స్వచ్ఛ మార్కెట్లలో వరుసగా చుట్టుగుంట రైతుబజార్, పీవీకే నాయుడు మార్కెట్, కొల్లి శారద మార్కెట్లకు బహుమతులు ప్రశంసా పత్రాలతో స్వచ్ఛ అవార్డుల్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌ఓ విజయలక్ష్మి, యంహెచ్‌ఓ భాను ప్రకాష్, కార్పొరేటర్ యేరువ సాంబిరెడ్డి, యస్‌యస్‌లు ఆనంద కుమార్, రాంబాబు, సోమశేఖర్, ఆయుబ్‌ఖాన్ పాల్గొన్నారు.

సందడిగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



కళాశాల ప్రాంగణంలో భోగిమంట వద్ద విద్యార్థినుల కోలాటం

గుంటూరు ఎడ్యుకేషన్: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయని ఏఎన్‌యూ విశ్రాంత రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు పేర్కొన్నారు. జేకేసీ కళాశాల రోడ్డులోని ఆర్వీఆర్ బీఈడీ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాల్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సాంబశివరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. కళాశాల కరస్పాండెంట్ గద్దె మంగయ్య మాట్లాడుతూ తెలుగు పండుగల విశిష్టతలు, భారత దేశ సంస్కృతి, సంప్రదాయాల విలువల్ని తెలుసుకొని వాటిని పాటించడం ఎంతో అవసరమని ఆయన విద్యార్థినులకు సూచించారు. ప్రిన్సిపాల్ మోటూరి రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నెలకొల్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలను ధరించి సంగీతం, జానపద నృత్యాలు ప్రదర్శించారు. కోలాటాలు, భోగి మంటలతో ఆనందోత్సాహాల మధ్య కళాశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

కేఎల్‌పీ స్కూల్లో సంబరాలు



ముందస్తు సంక్రాంతి సంబరాల్లో కృష్ణప్రసాద్, రథినీచౌదరి, ఉపాధ్యాయులు

గుంటూరు ఎడ్యుకేషన్: జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులు, పచ్చని తోరణాలు, అందమైన రంగవల్లులతో తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అచ్చ తెలుగు వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కె.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తెలుగు వారు జరుపుకునే పండుల్లో సంక్రాంతికి ప్రత్యేక స్థానముందని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకుడు కె. బసవపున్నయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ వై. రథినీచౌదరి, ఏవో కె. వెంకట్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి కలెక్టర్ అభినందన



కళాజ్యోత్స్నను అభినందిస్తున్న కలెక్టర్

నగరంపాలెం: వైఎస్సార్ కడప జిల్లాలోని రైల్వే కోడూరులో గత నెల 26, 27 తేదీల్లో కడప జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యాన 66వ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. అండర్ -19 కేటగిరిలో 59-63 కిలోల విభాగాన మైస్పేస్ తైక్వాండో అకాడమీ క్రీడాకారిణి రాచమల్లు కళాజ్యోత్స్న రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించింది. దీంతో ఆమె జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలకు ఎంపికైంది. ఈ నేపథ్యంలో కళాజ్యోత్స్నను కలెక్టర్ వేణుగోపాలరెడ్డి, స్టెప్ సీఈఓ వెంకటనారాయణ శనివారం కలెక్టరేట్‌లో సత్కరించారు. కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సమన్వయకర్త సునీత, ఎస్ఆర్ కళాశాల జోనల్ ఇన్‌చార్జి ఎం.పూర్ణ చంద్రరావు, అకాడమీ డీన్ అప్పిరెడ్డి, ప్రధాన ఆచార్యులు నిమ్మగడ్డ సురేష్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నెహ్రూనగర్: పింఛన్ పెంపుతో అవ్వాతాతలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నూతన సంవత్సర కానుక అందించారని 34వ డివిజన్ కార్పొరేటర్ బూసి రాజలత పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని 122వ సచివాలయంలో శనివారం పింఛన్‌దారులతో కలసి సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారని కొనియాడారు. డివిజన్ పరిధిలో 1100 పైగా పింఛన్లు ఉండగా, కొత్తగా మరో 50 మంజూరయ్యాయని ఆమె చెప్పారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మేయర్ కావటి

నెహ్రూనగర్: గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య పనివారల సంఘం (వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అనుబంధ సంస్థ) క్యాలెండర్‌ను తన చాంబర్‌లో శనివారం మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల్ని తన దృష్టికి తెస్తే, వెంటనే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుడు బోడపాటి కిశోర్ కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు గుత్తికొండ అంజిరెడ్డి, కాల్వపల్లి సాంబిరెడ్డి, యూనియన్ నాయకులు బత్తుల మరియన్న, భూపతి నాంచారయ్య, భజంత్రి రమణ, భీమవరపు రమణ, భజంత్రి శ్రీను, భూపతి సాంబశివరావు, గాలిముత్తం ఆదాం, పెదాల కృష్ణ, నక్కా నాంచారయ్య పాల్గొన్నారు.

పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలకు స్వచ్ఛ పురస్కారం



మేయర్, కమిషనర్ నుంచి స్వచ్ఛ పురస్కారం అందుకుంటున్న కృష్ణవేణి, పద్మజ

గుంటూరు ఎడ్యుకేషన్: లక్ష్మీపురం మెయిన్ రోడ్డులోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల గుంటూరు నగరపాలక సంస్థ నుంచి స్వచ్ఛ పాఠశాల పురస్కారాన్ని అందుకుంది. స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గుంటూరు నగరస్థాయిలో తమ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచినందుకు గాను మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, కమిషనర్ చేకూరి కీర్తి నుంచి శనివారం అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ పురస్కారాన్ని అందుకున్నారని కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ చెప్పారు. పాఠశాలను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దడంతో పాటు పిల్లలకు అవసరమైన ఇండోర్, అవుట్‌డోర్ ఆటల్ని నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయడం, క్రికెట్, బాస్కెట్ బాల్ కోర్టు, ఎన్‌సీసీ వంటి సదుపాయాల్ని కల్పించడం ద్వారా నగరపాలక సంస్థ నుంచి ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బందిని పాఠశాల కమిటీ అధ్యక్షుడు దేవినేని మల్లికార్జునరావు, సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు అభినందించారు.

బార్ ఏర్పాటును నిలిపివేయాలి

ముస్లిం ఐక్యవేదిక నాయకుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం ఐక్యవేదిక నాయకులు

పాత గుంటూరు: తూర్పు నియోజకవర్గంలోని పొన్నూరు రోడ్డులో కనకదుర్గమ్మ గుడి, మసీదు, కళాశాల, ఇండియన్ బ్యాంకు, అంజుమన్ స్కూలు, నివాసాలున్న ప్రాంతంలో బార్ ఏర్పాటును ముస్లిం ఐక్యవేదిక నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు షేక్ జియావుర్ రహమాన్ మాట్లాడుతూ ఇళ్ల మధ్య బార్ ఏర్పాటుకు నిర్వాహకులు లైసెన్స్ కోరితే వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బార్ ఏర్పాటు చేయవద్దని స్థానికులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. పాత గుంటూరు సీఐ వాసు ఘటన స్థలానికి చేరుకుని వివాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర జనరల్ సెక్రెటరీ హాజీ అబ్దుల్ కలాం, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బాజీ, సలీం, సభ్యులు అన్సారి, అల్లాబక్షు, మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ప్రయాణికులకు బహుమతులు



ప్రయాణికుడికి బహుమతి అందిస్తున్న అధికారిణి విజయగీత

పాత గుంటూరు: ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు బహుమతులను అందించే నూతన ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గుంటూరు- 2 డిపో పరిధిలోని నందివెలుగు రోడ్డు నుంచి తెనాలి రూటులో ప్రయాణించిన ముగ్గురిని విజేతలుగా ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా ప్రజా రవాణాధికారి కార్యాలయంలో అధికారిణి జి. విజయగీత విజేతలకు బహుమతులు అందించారు. గుంటూరు ఆర్టీసీ కాలనీకి చెందిన షేక్ ఎం. సుభానికు మొదటి బహుమతి, కొలకలూరుకు చెందిన ఎం. శైలజకు రెండవ బహుమతి, అనుమర్లపూడికు చెందిన జె. రాధికకు మూడవ బహుమతిని అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ నందివెలుగు రోడ్డు నుంచి తెనాలికి వెళ్లే ప్రయాణికులు తమ జర్నీ పూర్తయిన తరువాత టికెట్ వెనుక పేరు, సెల్ నంబర్ రాసి బస్‌లో ఉన్న గిఫ్ట్ స్కీం బాక్స్‌లో వేయాలని చెప్పారు. ఇందులో ముగ్గురు విజేతలను డ్రా ద్వారా సెలెక్ట్ చేసి ప్రతి నెలా 16న, 1వ తేదీల్లో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజరు షేక్ అబ్దుల్ సలామ్, సిబ్బంది పాల్గొన్నారు.

14న శ్రీ గోదాదేవి, రంగనాయకుల కల్యాణం



కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు

పాత గుంటూరు: లాలాపేటలోని శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో 14న భోగి పండుగ సందర్భంగా ఉదయం 10 గంటలకు 108 మంది కన్యలతో శ్రీ గోదాదేవి రంగనాయకులస్వామికి కూడారై పూజ, శ్రీ గోదాదేవి రంగనాయకుల స్వామి తిరు కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి. శ్రీనివాసరావు తెలిపారు. ఆ రోజు పూజల్లో పాల్గొనే కన్యలకు అందించే 108 పాయసం గిన్నెలను సామాజిక సేవకుడు ఆకుల ఏడుకొండలు శనివారం ఆలయానికి అందించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జయప్రకాశ్‌రెడ్డి, ధరకర్తల మండలి సభ్యులు విశాలాక్షి, వెంకట జ్యోతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాజీ సీఎం సిద్ధరామయ్యకు విగ్రహావిష్కరణ ఆహ్వానం

గుంటూరు మెడికల్: గుంటూరులో ఫిబ్రవరిలో జరగనున్న బీపీ మండల్ కాంస్య విగ్రహావిష్కరణ మహోత్సవానికి రావాలని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సిద్ధరామయ్యకు ఆహ్వానం అందజేసినట్లు మండల్ విగ్రహ నిర్మాణ కమిటీ కో- కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెనుకబడిన తరగతుల ఆత్మగౌరవ ప్రతీక అయిన బీపీ మండల్ విగ్రహాన్ని గుంటూరులో నెలకొల్పడం హర్షనీయమని సిద్ధరామయ్య పేర్కొన్నట్లు వెల్లడించారు. మండల్ విగ్రహాలు నెలకొల్పడం ద్వారా సామాజిక న్యాయం, మండల్ సిఫార్సుల ఆవశ్యకత, వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారం అనే అంశాలు ప్రజాబాహుళ్యంలోకి తీసుకెళ్లేందుకు దోహద పడుతుందని తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మండల్ సిఫార్సుల అమలు అంశాన్ని పొందుపరచడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. సిద్ధరామయ్యను కలసిన వారిలో తనతోపాటు బీసీ ఉద్యోగుల నేత గొల్ల కేశవులు, బడి సుధా యాదవ్, డాక్టర్ కృష్ణకుమార్ ఉన్నారని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా



కార్యక్రమంలో పాల్గొన్న మస్తానయ్య, భక్తులు

పాత గుంటూరు: బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని శ్రీ పద్మావతి కల్యాణ మండపం వేదికపై భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం హనుమాన్ చాలీసా అష్టోత్తర శత పర్యాయాల పారాయణ కార్యక్రమాన్ని కోగంటి వెంకట శ్రీరంగనాయకి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు సీహెచ్. మస్తానయ్య మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణ సర్వ కార్యజయం, ధైర్యం కలిగిస్తాయని తెలిపారు. విశేషంగా పాల్గొన్న భక్తులకు మహా హారతి అనంతరం తీర్థ, అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు లంక విజయబాబు, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సభ్యుడు పుట్టగుంట ప్రభాకర్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పరిషత్ వ్యవస్థాపకుడు బొల్లేపల్లి సత్యనారాయణ, లలితాంబ దంపతులు పర్యవేక్షించారు.

నాట్కో ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ నన్నపనేనికి అవార్డు



అవార్డు స్వీకరిస్తున్న నన్నపనేని సదాశివరావు

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి నాట్కో క్యాన్సర్ సెంటర్‌కు చెందిన నాట్కో ట్రస్టు వైస్ ప్రెసిడెంట్ నన్నపనేని సదాశివరావు శనివారం విశాఖపట్నంలో భారతీయ సంతతికి చెందిన అమెరికన్ వైద్యుల సంఘం 16వ గ్లోబల్ హెల్త్ సమ్మిట్‌లో పాల్గొని ప్రసంగించారు. సీఈఓల ఫోరంలో సదాశివరావు మాట్లాడుతూ అమెరికాలో ఉన్న వైద్యులు స్వదేశానికి వచ్చి సేవ చేయాలని పిలుపునిచ్చారు. నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో గుంటూరు జీజీహెచ్, ఇతర ప్రాంతాల్లో చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం హెల్త్ సమ్మిట్ నిర్వాహకులు సదాశివరావుకు అవార్డు అందజేశారు.

రవికి డాక్టరేట్ ప్రదానం



ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగ పరిశోధకుడు కె. రవికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ పి. కిరణ్మయి తెలిపారు. ఆయన మైక్రోబయాలజీ విభాగ పరిశోధనా పర్యవేక్షకుడు కె. మల్లికార్జున పర్యవేక్షణలో 'ఐసోలేషన్, స్క్రీనింగ్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ పాలిగాలాక్టురోనేస్ ఫ్రమ్ మాన్‌గ్రూవ్ సాయిల్స్ ఆఫ్ గిలకలదిండి అండ్ మలకయలంక ఆఫ్ కృష్ణా డిస్ట్రిక్, ఏపీ' అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించినందుకుగాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు.

నేడు వాసవీ మాత ఆలయంలో శిలాఫలకం ఆవిష్కరణ

పాత గుంటూరు: గంటలమ్మ చెట్టు వీధిలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కొత్తూరి వెంకట నరసింహారావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్రేన్ సంస్థల అధినేత జి.వి.ఎస్.ఎల్. కాంతారావు పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించి, 108 ముత్తయిదువులకు పసుపుకుంకుమ అందిస్తారని పేర్కొన్నారు. భక్తులు పాల్గొనాలని నరసింహారావు కోరారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం



సమావేశంలో పాల్గొన్న అదనపు కమిషనర్ రోజా, అధికారులు

పాత గుంటూరు: సమాచార హక్కు చట్టంపై అధికారులు, సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు సమగ్ర అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా సూచించారు. రాజాగారి తోటలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శనివారం నగరపాలక సంస్థ మినిస్టీరియల్ సిబ్బంది, సచివాలయ అడ్మిన్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ కార్యదర్శులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సమగ్ర అవగాహన కలిగి ఉండి నిర్దేశిత సమయంలో, లభ్యతలో ఉన్న సమాచారాన్ని అందించాలని చెప్పారు. దరఖాస్తుల పరిష్కారం, అప్పీల్ సమయం, అథారిటీ, జరిమానాలు, సంబంధిత రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు. ప్రతి విభాగంలో సమాచార హక్కు దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేకంగా అధికారుల్ని నియమించినట్లు చెప్పారు. ఎన్‌జీవో అసోసియేషన్ నగర కార్యదర్శి ఎం.ఎస్. మూర్తి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ భాస్కర్, సిటీప్లానర్ మూర్తి, డెప్యూటీ సిటీప్లానర్ కోటయ్య, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అల్‌కరాజ్ దూరం

సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌నుంచి వరల్డ్ నంబర్‌వన్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్‌కరాజ్ తప్పుకున్నాడు. గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధపడుతున్న అతను సరైన సమయంలో కోలుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించాడు. గత ఏడాది సెప్టెంబర్ 12న అల్‌కరాజ్ ఏటీపీ చరిత్రలో అతి పిన్న వయసులో వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. అల్‌కరాజ్ దూరం కావడంతో డిఫెండింగ్ చాంపియన్ రాఫెల్ నాదల్ ఈ టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలోకి దిగనున్నాడు.

పంత్ మోకాలికి శస్త్ర చికిత్స

కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భారత క్రికెటర్ రిషభ్ పంత్‌కు ముంబైలో మోకాలి శస్త్రచికిత్స జరిగింది. డాక్టర్ దిన్షా పర్డీవాలా శుక్రవారం ఈ సర్జరీని నిర్వహించారని... ప్రస్తుతం పంత్ అబ్జర్వేషన్‌లో ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అతని రీహాబిలిటేషన్ పూర్తి అయ్యే వరకు పర్డీవాలా తగిన సూచనలు ఇస్తారని, వాటిని బీసీసీఐ డాక్టర్ల పర్యవేక్షణలో అమలు చేస్తారని బోర్డు అధికారి చెప్పారు.



మండే సూర్యుడు...

సూర్యకుమార్ 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 112 నాటౌట్

- చివరి టి20లో 91 పరుగులతో శ్రీలంకపై భారత్ ఘనవిజయం
- 2–1తో సిరీస్ వశం

రాజ్‌కోట్: సూర్యకుమార్ యాదవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంక కొట్టుకుపోయింది. టీమిండియా 91 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. టాస్ నెగ్గిన భారత్ మొదట 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్ (51 బంతుల్లో 112 నాటౌట్; 7 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ సెంచరీ సాధించాడు. రాహుల్ త్రిపాఠి (16 బంతుల్లో 35; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిశాడు. అనంతరం శ్రీలంక 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. కుశాల్ మెండిస్ (23), షనక (23) టాప్ స్కోరర్లు.

సూర్య ది గ్రేట్ ఇన్నింగ్స్

నాలుగో బంతికి ఇషాన్ కిషన్ (1) వికెట్ తీసిన లంకకు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్న రాహుల్ త్రిపాఠి మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, శుబ్‌మన్ గిల్ (36 బంతుల్లో 46; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మొదటి 9 బంతుల్లో సింగిల్ కూడా తీయలేకపోయాడు! తీక్షణ ఐదో ఓవర్లో 3 బౌండరీలు బాదిన త్రిపాఠి... కరుణరత్నే ఆరో ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. అదే ఊపులో థర్డ్‌మ్యాన్ దిశగా షాట్ ఆడబోయి మదుషంక చేతికి చిక్కాడు. 'పవర్ ప్లే' ఆఖరి బంతికి సూర్య క్రీజులోకి వచ్చాడు. 6 ఓవర్ల పవర్ ప్లేనే అయిపోయింది. మిగతా 14 ఓవర్ల పవర్ స్ట్రోక్స్ ఎలావుం టాయో 'స్కై' చూపెట్టాడు. కవర్ డ్రైవ్, ర్యాంప్ షాట్లతో టచ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ స్కోరు బోర్డును ఆద్యంతం పరుగు పెట్టించాడు. స్పిన్, పేస్, గూగ్లీ ఇలా ఏ బంతి వేసిన తన శైలి షాట్లతో చెలరేగిపోయాడు. పేస్‌తో ముఖం మీదికి వచ్చే బంతుల్ని విడిచి పెట్టలేదు. అదే పనిగా ర్యాంప్ షాట్లతో సిక్స్‌లు, ఫోర్లుగా దంచేస్తూ 26 బంతుల్లోనే ఫిఫ్టీని అవలీలగా పూర్తి చేసుకున్నాడు. అతని షాట్లకు ఆకాశమే హద్దయ్యింది. ఫుట్ టాస్ బంతుల్ని, యార్కర్ డెలివరీల్ని మంచినీళ్ల ప్రాయంలా బౌండరీలకు తరలించాడు. ఎలా వేసినా దంచేశాడు. అతని ధాటికి మదుషంక 13వ ఓవర్లో 18 పరుగులు రాగా... తీక్షణ మరుసటి ఓవర్లో 2, 4, 6, 6, 1లతో సూర్య వేగం ఇంకాస్త పెంచాడు. ఆఖరి బంతిని ఆడిన గిల్ బౌండరీ కొట్టడంతో ఆ ఓవర్లో 23 పరుగులొచ్చాయి. కేవలం ఈ రెండు ఓవర్లలోనే భారత్ 113/2 నుంచి 154/2కు చేరింది. హసరంగ 15వ ఓవర్లో గిల్ క్లీన్‌బౌల్డయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (4), దీపక్ హుడా (4) స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించినా... సూర్య బాదుడుకు అదేమంతా ప్రభావమే చూపలేదు. ఆఖర్లో జతయిన అక్షర్ పటేల్ (9 బంతుల్లో 21 నాటౌట్; 4 ఫోర్లు) చకచకా బౌండరీలు బాదాడు.



సూర్యకుమార్

18వ ఓవర్ చివరి బంతికి భారత్ స్కోరు 200కు చేరగా, 19వ ఓవర్ తొలి బంతికి సూర్యకుమార్ (45 బంతుల్లో; 6 ఫోర్లు, 8 సిక్సర్లు) సెంచరీ పూర్తయ్యింది. పొట్టి ఫార్మాట్‌లో అతనికిది మూడో సెంచరీ కావడం విశేషం.

లంక గిలగిల

భారీ లక్ష్యం చూడగానే శ్రీలంక బ్యాటర్స్ బెదిరినట్లున్నారు. క్రీజులోకి 11 మంది దిగినా... అందులో ఏ ఒక్కరు కనీసం పాతిక పరుగులైనా చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో విమర్శలపాలైన భారత బౌలింగ్ ఒక్కసారిగా దెబ్బతిన్న పులిలా పంజా విసిరింది. నిసాంక (15; 3 ఫోర్లు), అవిష్క ఫెర్నాండో (1), ధనంజయ (14 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్), అసలంక (14 బంతుల్లో 19; 2 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ షనక, హసరంగ (9) ఎవరు వచ్చినా ఆడింది కాసేపే! భారీ లక్ష్యానికి తగ్గ భాగస్వామ్యం ఒక్కటంటే ఒక్కటైన నిలబడకుండా బౌలర్లు సమష్టిగా దెబ్బతీశారు. దీంతో కనీసం 17 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది.



స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) ధనంజయ (బి) మదుషంక 1; గిల్ (బి) హసరంగ 46; త్రిపాఠి (సి) మదుషంక (బి) కరుణరత్నే 35; సూర్యకుమార్ నాటౌట్ 112; హార్దిక్ (సి) ధనంజయ (బి) రజిత 4; హుడా (సి) హసరంగ (బి) మదుషంక 4; అక్షర్ నాటౌట్ 21; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228.** వికెట్ల పతనం: 1–3, 2–52, 3–163, 4–174, 5–189. బౌలింగ్: మదుషంక 4–0–55–2, రజిత 4–1–35–1, తీక్షణ 4–0–48–0, కరుణరత్నే 4–0–52–1, హసరంగ 4–0–36–1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (సి) మావి (బి) అర్ష్‌దీప్ 15; మెండిస్ (సి) ఉమ్రాన్ (బి) అక్షర్ 23; ఫెర్నాండో (సి) అర్ష్‌దీప్ (బి) పాండ్యా 1; ధనంజయ (సి) గిల్ (బి) చహల్ 22; అసలంక (సి) మావి (బి) చహల్ 19; షనక (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 23; హసరంగ (సి) హుడా (బి) ఉమ్రాన్ 9; కరుణరత్నే (ఎల్బీ) (బి) పాండ్యా 0; తీక్షణ (బి) ఉమ్రాన్ 2; రజిత నాటౌట్ 9; మదుషంక (బి) అర్ష్‌దీప్ 1; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (16.4 ఓవర్లలో ఆలౌట్) 137.** వికెట్ల పతనం: 1–44, 2–44, 3–51, 4–84, 5–96, 6–107, 7–123, 8–127, 9–135, 10–137. బౌలింగ్: పాండ్యా 4–0–30–2, అర్ష్‌దీప్ 2.4–0–20–3, శివమ్ మావి 1–0–6–0, అక్షర్ 3–0–19–1, ఉమ్రాన్ 3–0–31–2, చహల్ 3–0–30–2.

చేతన్ శర్మకే మళ్లీ చైర్మన్ పదవి

భారత క్రికెట్ సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించిన బీసీసీఐ

18 నవంబర్ 2022...పనితీరు బాగా లేదంటూ చేతన్ శర్మ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీని రద్దు చేసి కొత్తగా దరఖాస్తులు కోరిన బీసీసీఐ...

7 జనవరి 2023... సెలక్టర్లలో ఒకడిగా ఎంపిక కావడమే కాదు... కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పునర్నియామకం...



ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఐదుగురు సభ్యుల కొత్త సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించింది. చేతన్ శర్మ (నార్త్‌జోన్) చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సలీల్ అంకోలా (వెస్ట్), సుబ్రతో బెనర్జీ (ఈస్ట్), శివ్ సుందర్ దాస్ (సెంట్రల్), ఎస్.శరత్ (సౌత్‌జోన్) సభ్యులుగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వైఫల్యం అనంతరం బోర్డు రద్దు చేసిన కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన చేతన్ శర్మనే మరోసారి చైర్మన్ కావడం విశేషం. అయితే పేరుకు కమిటీ రద్దయినా...ఇదే బృందం న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు, తాజాగా శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌కు కూడా జట్లను ఎంపిక చేసింది. టీమ్ పేలవ ప్రదర్శనపై జరిగిన సమీక్షా సమావేశంలో కూడా చేతన్ శర్మ పాల్గొన్నాడు.

ఎంపిక జరిగిందిలా...

సెలక్టర్ పదవి కోసం సుమారు 600 దరఖాస్తులు వచ్చినట్లు బీసీసీఐ ప్రకటించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే, సులక్షణా నాయక్ సభ్యులుగా ఉన్న బోర్డు క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇందులో అన్ని అర్హతలు ఉన్న 11 మందిని షార్ట్ లిస్ట్ చేసి జనవరి 1 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించింది. చైర్మన్‌గా గరిష్టంగా ఏడాదికి రూ. 1 కోటి వేతనం కావడంతో... ఇంతకంటే ఎక్కువగా ఆర్జిస్తున్న పలువురు మాజీ అగ్రశ్రేణి క్రికెటర్లు సెలక్టర్ కావడానికి ఇష్టపడటం లేదు.

అనుభవమిదీ...

చేతన్ భారత్ తరఫున 23 టెస్టులు, 65 వన్డేలు ఆడి 128 వికెట్లు పడగొట్టగా, సలీల్ అంకోలా 1 టెస్టు, 20 వన్డేలు ఆడి 15 వికెట్లు తీశాడు. 23 టెస్టులు, 4 వన్డేలు ఆడి 1375 పరుగులు చేసిన శివ్ సుందర్ దాస్ నేపథ్యం ఒడిషానే అయినా కెరీర్ చివర్లో విదర్భకు ఆడటంతో సెంట్రల్‌జోన్‌నుంచి అతని పేరును పరిగణలోకి తీసుకున్నారు. సుబ్రతో బెనర్జీ 1 టెస్టు, 6 వన్డేలు ఆడి 8 వికెట్లు పడగొట్టాడు. ఎస్.శరత్ ఒక్కడే అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అయితే దేశవాళీలో 139 మ్యాచ్‌ల ఘనమైన అనుభవంతో పాటు ఇటీవలి వరకు జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా పని చేయడం కూడా కలిసొచ్చింది.

టాటా ఓపెన్ విజేత గ్రీక్‌స్పూర్



పుణే: భారత్‌లో నిర్వహించే ఏకైక ఏటీపీ టోర్నీ టాటా ఓపెన్ మహారాష్ట్ర (ఏటీపీ 250) శనివారం ముగిసింది. సింగిల్స్‌లో నెదర్లాండ్స్ ఆటగాడు గ్రీక్‌స్పూర్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో గ్రీక్‌స్పూర్ 4–6, 7–5, 6–3 స్కోరుతో బెంజమిన్ బోన్జి (ఫ్రాన్స్)ను ఓడించాడు. 2 గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి సెట్‌ను కోల్పోయినా...పట్టుదలతో ఆడిన 26 ఏళ్ల గ్రీక్‌స్పూర్ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. మరో వైపు డబుల్స్‌లో భారత జోడి శ్రీరామ్ బాలాజీ – జీవన్ నెడుంజెళియన్ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో సాండర్ గిల్ – జొరాన్ వీగన్ (బెల్జియం) ద్వయం 6–4, 6–4తో శ్రీరామ్–జీవన్‌లపై విజయం సాధించింది.

దక్షిణాఫ్రికా 149/6

సిడ్నీ: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా పేలవ బ్యాటింగ్ ప్రదర్శన కొనసాగింది. మూడో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ టీమ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఖాయా జోండో (39), తెంబా బవుమా (35) మాత్రమే ఫర్వాలేదనిపించారు. ఇప్పటికీ దక్షిణాఫ్రికా మరో 326 పరుగులు వెనుకబడి ఉంది. అయితే ఆసీస్ ఆధిపత్యం కనిపిస్తున్నా...టెస్టు 'డ్రా'గానే ముగియవచ్చు! చివరి రోజు ఆదివారం గరిష్టంగా వేయగలిగే 98 ఓవర్లలో మిగిలిన 14 దక్షిణాఫ్రికా వికెట్లను తీయడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అంతకు ముందు వాన కారణంగా లంచ్ వరకు కూడా ఒక్క బంతీ పడలేదు. దాంతో ఓవర్‌నైట్ స్కోరు 475/4 వద్దనే తొలి ఇన్నింగ్స్‌ను ఆసీస్ డిక్లేర్ చేసింది. ఫలితంగా 195 పరుగులతో ఉస్మాన్ ఖాజా నాటౌట్‌గా నిలిచాడు. ఫ్రాంక్‌వారెల్ (197 నాటౌట్), సచిన్ (194 నాటౌట్) తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ డిక్లేరేషన్‌తో 190ల్లో ఆగిపోయిన మూడో ఆటగాడిగా ఖాజా నిలిచాడు.

సినిమా



● పొన్నియిన్ సెల్వన్



● ఆర్ఆర్ఆర్

ఏషియన్ ఫిల్మ్ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు

● పొన్నియిన్ సెల్వన్‌కు ఆరు ● ఆర్ఆర్ఆర్‌కు రెండు

పదహారవ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌కు సంబంధించిన నామినేషన్స్ శనివారం వెల్లడయ్యాయి. ఈ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు 'పొన్నియిన్ సెల్వన్ 1', 'ఆర్ఆర్ఆర్'కి నామినేషన్స్ దక్కాయి. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియిన్ సెల్వన్ 1' ఆరు విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్) నామినేషన్స్ దక్కించుకుంది. విక్రమ్, 'జయం' రవి, కార్తీ, ఐశ్వర్యా రాయ్, త్రిష తదితరులు ముఖ్య తారలుగా ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందింది. తొలి భాగం గత ఏడాది సెప్టెంబరు 30న విడుదలై, దాదాపు 500 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసి బాక్సాఫీస్ రికార్డును సృష్టించింది. కాగా రెండో భాగం 'పొన్నియిన్ సెల్వన్ 2' ఈ ఏడాది ఏప్రిల్ 28న రిలీజ్ కానుంది. ఇక గత ఏడాది సంచలన విజయం సాధించిన 'ఆర్ఆర్ఆర్' సినిమా రెండు విభాగాల్లో (బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్, బెస్ట్ సౌండ్) నామినేషన్ దక్కించుకుంది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2022 మార్చి 25న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 1300 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిందీ చిత్రం. ఇక ఈ 16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో నామినేషన్ దక్కించుకున్నవారు అవార్డులూ అందుకుంటారా? అనేది మార్చి 12న తెలుస్తుంది. ఎందుకంటే ఆ రోజు హాంకాంగ్‌లో ఈ అవార్డుల వేడుక జరగనుంది.

బాఫ్తా లాంగ్ లిస్ట్‌లో ఆర్ఆర్ఆర్

95వ ఆస్కార్ అవార్డుల షార్ట్ లిస్ట్ (నాటు నాటు పాట), గోల్డెన్ గ్లోబ్ నామినేషన్స్.. ఇలా ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం మరో ఘనతను సాధించింది. 2023 బాఫ్తా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) లాంగ్ లిస్ట్‌లో చోటు దక్కించుకుంది. నాన్ ఇంగ్లిష్ విభాగంలో 'ఆర్ఆర్ఆర్'కు చోటు దక్కింది. ఇదే విభాగంలో సౌత్ కొరియన్ ఫిల్మ్ 'డెసిషన్ టు లీవ్' ఉంది. ఇక ఈ బాఫ్తా లాంగ్ లిస్ట్ డాక్యుమెంటరీ జాబితాలో ఇండియాకు చెందిన 'ఆల్ దట్ బ్రీత్స్' కూడా ఉంది. ఈ ఏడాది జనవరి 19న బాఫ్తా నామినేషన్స్ రానున్నాయి. ఫిబ్రవరి 19న అవార్డుల ప్రదానం జరుగుతుంది. మరి... లాంగ్ లిస్ట్‌లో ఉన్న చిత్రాలు నామినేషన్ దక్కించుకుని, అవార్డూ దక్కించుకుంటాయా అనేది చూడాలి.

సౌత్ కొరియన్ మూవీకి 10 నామినేషన్లు

16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో సౌత్ కొరియన్ థ్రిల్లర్ 'డెసిషన్ టు లీవ్' చిత్రం 10 విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ సౌండ్) నామినేషన్స్ దక్కించుకుంది. ఇదే సినిమా 95వ ఆస్కార్ అవార్డుల్లో ఇంటర్‌నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో షార్ట్ లిస్ట్ కావడం మరో విశేషం. అంతే కాదు.. ఈ ఏడాది కేన్స్ చిత్రోత్సవాల్లో బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఈ చిత్రదర్శకుడు పార్క్ చాన్ వూక్ అందుకున్నారు.

అయ్యో ఏంటో ...

సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'అయ్యో ఏంటో నాకు' అనే లిరికల్ పాటను శనివారం విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, స్వీకర్ అగస్తి పాడారు. ''పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఈ చిత్రం రూపొందించారు. సంక్రాంతి పండగకి వస్తున్న మా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది.




● సంతోష్

"చిరంజీవిగారి జడ్జిమెంట్ పక్కాగా ఉంటుంది. 153 సినిమాలు చేసిన అనుభవం ఆయనది. అలాంటి చిరంజీవిగారు నేను చేసిన 'వాల్తేరు వీరయ్య' ఫైనల్ కాపీ చూస్తున్నారన్నప్పుడు రెండు రాత్రులు నిద్రపట్టలేదు. సినిమా చూశాక చిరంజీవిగారు నన్ను హత్తుకుని 'బ్లాక్ బస్టర్ కొడుతున్నాం బాబీ' అన్నారు.. ఆ మాటతో గర్వంగా ఫీలయ్యాను" అని డైరెక్టర్ బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) అన్నారు. చిరంజీవి, శ్రుతీహాసన్ జంటగా రవితేజ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానున్న సందర్భంగా బాబీ చెప్పిన విశేషాలు.

ఆ ఇద్దరిలా నేనూ సపోర్ట్ లేకుండా వచ్చా!

- దర్శకుడు బాబీ



● చిరంజీవిగారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా ప్రయాణం మొదలైంది. ఆయన సినిమాలో ఏదో ఒక విభాగంలో పని చేయాలనే కల ఉండేది. అలాంటిది మెగాస్టార్‌ని నేను డైరెక్ట్ చేసిన 'వాల్తేరు వీరయ్య' విడుదలవుతుండటం నా జీవితంలో స్పెషల్ మూమెంట్. ప్రెస్‌మీట్‌లో చిరంజీవిగారు నన్ను కౌగలించుకొని ముద్దు పెట్టుకున్న ఫోటోని ఫ్రేమ్ కట్టించుకుని ఇంట్లో, ఆఫీసులో పెట్టుకున్నా. ● 'వాల్తేరు వీరయ్య' కథని లాక్‌డౌన్‌కి ముందు చిరంజీవిగారికి చెప్పాను. అయితే లాక్‌డౌన్‌లో ప్రేక్షకులు ఓటీటీకి, డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందర్నీ అలరించే కథ చెప్పాలని దృష్టి పెట్టాం.. ఆ ఆలోచనల నుంచి రవితేజగారి పాత్ర పుట్టింది. ఇద్దరి పాత్రలని సమానంగా డిజైన్ చేశాను. బీ, సీ సెంటర్ ఆడియన్స్‌తో పాటు మల్టీప్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని వాణిజ్య అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ● చిరంజీవిగారు హిట్‌కి పొంగిపోరు.. ఫ్లాప్‌కి నిరుత్సాహపడరు. రవితేజగారూ అంతే. ఏ సినిమాకైనా ఇద్దరూ ప్రాణం పెట్టి చేస్తారు. ఎలాంటి నేపథ్యం లేకుండా స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజగార్లలా నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. వాళ్లిద్దరితో సినిమా చేయడం నా అదృష్టం. ● సంక్రాంతికి పోటీ ఉంటుంది.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో? అయితే నవీన్, రవిగార్లు కావడంతో ఒత్తిడి లేదు. 'వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి' చిత్రాలకు నిర్మాతలు ఒక్కరే కాబట్టి రెండు సినిమాలూ బాగుండాలని పాజిటివ్‌గా ఎదురు చూస్తున్నాం. గోపీచంద్ డైరెక్టర్‌గా, నేను రచయితగా ఇద్దరం చాలా కాలం ప్రయాణం చేశాం. మేమిద్దరం ఒకే బ్యానర్‌లో రెండు చిత్రాలతో సంక్రాంతికి రావడం హ్యాపీగా ఉంది. ఒకరికొకరం ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నాం. ● చిరంజీవిగారిని అభిమానించే ఫ్యాన్స్ రవితేజగారిని కూడా అభిమానిస్తారు. చిరంజీవిగారి స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగానని రవితేజగారు ఎన్నో సార్లు చెప్పారు. సైడ్ క్యారెక్టర్స్ చేసుకునే రవితేజగారు స్టార్ హీరోగా ఎదగడం చిరంజీవిగారికి కూడా ఆనందమే. ఇద్దరికీ హిందీలో మంచి మార్కెట్ ఉంది కాబట్టే ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లోనూ రిలీజ్ చేస్తున్నాం.

త్రిష కాదు.. కాజల్?

అజిత్ అరవైరెండో సినిమాలో కథానాయిక ఎవరు? కొన్ని రోజులుగా చెన్నై కోడంబాక్కమ్‌లో జరుగుతున్న చర్చ ఇది. ముందుగా నయనతార పేరు వినిపించింది. ఆ తర్వాత త్రిష పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు కాజల్ అగర్వాల్ పేరు ప్రచారంలోకి వచ్చింది. అజిత్ 62వ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించనున్నారు. ఇందులో అజిత్ సరసన హీరోయిన్, విఘ్నేష్ భార్య నయనతార నటిస్తారనే ప్రచారం జరిగింది. కారణాలు బయటకు రాలేదు కానీ నయనతార నటించడంలేదట. ఆ తర్వాత త్రిషను సంప్రదించాలనుకున్నారని సమాచారం. అయితే త్రిష కూడా కాదట. కాజల్ అగర్వాల్‌ని ఫైనలైజ్ చేసే ఆలోచనలో యూనిట్ ఉందని సమాచారం. తల్లయ్యాక కాజల్ కొంత బ్రేక్ తీసుకుని, ఇప్పుడు మళ్లీ షూటింగ్స్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రస్తుతం కమల్‌హాసన్‌తో ఆమె 'ఇండియన్ 2' చేస్తున్నారు. ఇక గతంలో అజిత్ సరసన కాజల్ 'వివేకం' (2017)లో నటించారు. సో.. మరోసారి ఈ జోడీ కుదురుతుందా? కొన్ని రోజుల్లో తెలిసిపోతుంది.






కొత్తవారిని ప్రోత్సహించాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

"తెలుగు సినిమా పరిశ్రమకు కొత్త తరం అవసరం చాలా ఉంది. కొత్తవారు చేస్తున్న ఈ 'అష్టదిగ్బంధనం' సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొత్తవారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రోత్సహించినప్పుడే మరిన్ని కొత్త సినిమాలు వస్తాయి'' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సూర్య భరత్ చంద్ర, ఇషికా ముఖ్య తారలుగా బాబా పీఆర్ దర్శకత్వంలో మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మిస్తున్న చిత్రం 'అష్టదిగ్బంధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. మనోజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ – ''ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనున్నాం. ఒక వినూత్న కథాంశంతో బాబా పీఆర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయింది'' అన్నారు. ''హైదరాబాద్ నేపథ్యంలో సాగే హై వోల్టేజ్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ ఇది'' అని బాబా పీఆర్ అన్నారు. ''నటనకు అవకాశం ఉన్న పాత్ర చేస్తున్నాను'' అన్నారు సూర్య భరత్ చంద్ర. ''తెలుగులో నాకు ఇది మూడో సినిమా'' అన్నారు ఇషికా.

సంగీత దర్శకుడు చాంద్ బాషా మృతి



నృత్యదర్శకురాలు సుచిత్ర తండ్రి, గేయ రచయిత చంద్రబోస్ మామ, సంగీత దర్శకుడు చాంద్ బాషా (92) మృతి చెందారు. హైదరాబాద్ మణికొండలోని ఆయన స్వగృహంలో శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. చాంద్ బాషా దక్షిణాదిలో పలు సినిమాలకు సంగీత దర్శకునిగా చేశారు. తెలుగులో 'ఖడ్గ తిక్కన, బంగారు సంకెళ్లు, స్నేహమేరా జీవితం, మానవుడే దేవుడు', కన్నడంలో 'అమర భారతి, చేడిన కిడికి' వంటి పలు చిత్రాలకు స్వరాలందించారాయన. చాంద్ బాషాకి ముగ్గురు అమ్మాయిలు, ఒక కొడుకు ఉన్నారు. వారిలో సుచిత్ర కొరియోగ్రాఫర్‌గా, డైరెక్టర్‌గా (2004లో 'పల్లకిలో పెళ్లికూతురు' సినిమా తెరకెక్కించారు) సుపరిచితమే. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో శనివారం ఉదయం చాంద్ బాషా అంత్యక్రియలు జరిగాయి. కాగా ఆయన మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.